ప్రజాశక్తి

మంగళవారం 22 జూలై 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

మరో నాలుగు రోజులు...

రెండు రోజులుగా భారీ వర్షాలు ● ఎన్‌టిఆర్ జిల్లాలో 421 మిమీ వర్షపాతం ● కృష్ణాలో 770 మిమీ నమోదు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ : ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో మరో నాలుగు రోజులపాటు పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు వంటి వాటి దగ్గర నిలబడవద్దని ఆయన సూచించారు. వేటకు వెళ్లే మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రెండు జిల్లాలవ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం 8.30 గంటలకు వెల్లడించిన వివరాల ప్రకారం... ఎన్‌టిఆర్ జిల్లాలో సగటున 21.04 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా మొత్తంగా 420.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా విజయవాడ రూరల్ మండలంలో 68.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, అత్యల్పంగా విస్సన్నపేట మండలంలో 1.4 మిల్లీమీటర్లు నమోదైంది. అలాగే కృష్ణాజిల్లావ్యాప్తంగా 770 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో సగటు వర్షపాతం 29.6 మిల్లీమీటర్లుగా ఉంది. అత్యధికంగా కంకిపాడు మండలంలో 98.20 మిల్లీమీటర్లు, అత్యల్పంగా పెడన మండలంలో 2.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రెండు జిల్లాల్లోని ఆయా మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలిలా ఉన్నాయి.

కృష్ణాజిల్లా			
మండలం	వర్షపాతం (మిమీ)	14.కోడూరు	19.40
		15.పామర్రు	18.60
		16.బాపులపాడు	17.40
1.కంకిపాడు	98.20	17.బంటుమిల్లి	13.20
2.నందివాడ	92.40	18.గుడ్లవల్లేరు	12.80
3.గన్నవరం	90.20	19.మొవ్వ	09.20
4.పెనమలూరు	56.80	20.అవనిగడ్డ	08.80
5.ఉంగుటూరు	48.20	21.కృత్తివెన్ను	05.20
6.ఉయ్యూరు	44.60	22.మోపిదేవి	05.20
7.గుడివాడ	41.40	23.గూడూరు	04.20
8.తోట్లవల్లూరు	37.20	24.మచిలీపట్నం నార్త్	03.20
9.నాగాయలంక	33.20	25.మచిలీపట్నం సౌత్	03.20
10.పెదపారుపూడి	30.80	26.పెడన	02.60
11.ఘంటసాల	27.20	జిల్లా మొత్తం	770.00
12.పమిడిముక్కల	26.40	జిల్లా సగటు	29.60
13.చల్లపల్లి	20.40		

ఎన్‌టిఆర్ జిల్లా			
మండలం	వర్షపాతం (మిమీ)	11.జి.కొండూరు	08.80
		12.పెనుగంచిప్రోలు	06.80
		13.రెడ్డిగూడెం	05.60
1.విజయవాడ రూరల్	68.80	14.నందిగామ	03.40
2.విజయవాడ నార్త్	51.20	15.వత్సవాయి	02.60
3.విజయవాడ ఈస్ట్	51.00	16.విస్సన్నపేట	01.40
4.విజయవాడ సెంట్రల్	50.80	17.మైలవరం	00.00
5.విజయవాడ వెస్ట్	50.80	18.గంపలగూడెం	00.00
6.కంచికచర్ల	48.60	19.తిరువూరు	00.00
7.వీరులపాడు	29.40	20.ఎ.కొండూరు	00.00
8.ఇబ్రహీంపట్నం	18.60	మొత్తం	420.80
9.చందర్లపాడు	12.60	జిల్లా సగటు	21.04
10.జగ్గయ్యపేట	10.40		

ప్రకాశం బ్యారేజికి చేరిన వరద నీరు



ప్రకాశం బ్యారేజికి వరద

ఇన్‌ఫ్లో 7,250 క్యూసెక్కులు

అవుట్‌ఫ్లో 11,078 క్యూసెక్కులు

ప్రకాశం బ్యారేజికి వరద నీరు వచ్చి చేరింది. ప్రకాశం బ్యారేజి ఎగువన గత రెండు రోజుల నుంచి కృష్ణానది పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు మునేరు, వైరా ఏరు నుండి వరద నీరు వచ్చి కృష్ణానదిలో చేరుతోంది. ఈ నేపథ్యంలో ప్రకాశం బ్యారేజి నుంచి 7,250 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. బ్యారేజికి చెందిన 10 గేట్లను ఒక అడుగు పైకెత్తి నీటిని దిగువకు పంపుతున్నారు. కాల్వలకు 11,078 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కృష్ణాడెల్టా పరిధిలోని ఇఇ మెయిన్ కెనాల్‌కు 3,312 క్యూసెక్కులు, కెడబ్ల్యు మెయిన్ కెనాల్‌కు 516 క్యూసెక్కులు, ఇతర కాల్వలకు 3,828 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం బ్యారేజి నీటి మట్టం 12 అడుగులుగా ఉంది.

డ్రైనేజీల నిర్వహణపై దృష్టిపెట్టండి : కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ, అర్బన్, సిటీ : డ్రైనేజీ వ్యవస్థపై అధికారులు దృష్టిపెట్టాలని, నిర్వహణ పరంగా ఎక్కడా లోపాలు ఉండటానికి వీల్లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు స్పష్టం చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ సోమవారం విజయవాడలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డు, నిర్మలా కాన్వెంట్ రోడ్డు, వన్‌టౌన్‌లో బ్రిడ్జి, దేవీనగర్, న్యూ రాజరాజేశ్వరిపేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వర్షం నీరు ఎక్కడా రోడ్లపై నిలిచిపోకుండా చూడాలని, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా నీళ్లు నిలిచినా, డ్రైనేజీ సమస్య ఉన్నా 91549 70454 నంబరుకు ఫోన్‌చేసి సమాచారమివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఎంసి చీఫ్ ఇంజినీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, ఇఇ జి.సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.



వెట్టిచాకిరీ...అరకొర వేతనాలు...

● మధ్యాహ్న భోజన కార్మికుల ఇక్కట్లు

ప్రజాశక్తి - గన్నవరం : ఏళ్ల తరబడి వంట కార్మికులు వెట్టి చాకిరీ పనిచేస్తున్నా ప్రభుత్వం వారిపై కనికరం చూపడంలేదు. వారి సమస్యలను పాలకులు పరిష్కరించడం లేదు. తమ జీవితాల్లో ఎప్పటికి వెలుగు వస్తుందో తెలియడం లేదని వంట కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలనే మంచి లక్ష్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. అయితే లక్ష్యాలకు తగ్గట్టుగా ఆ పథకాన్ని పటిష్టంగా అమలు చేయడంలేదు. ఈపథకంలో పనిచేస్తున్న వారు అట్టడుగు వర్గాలకు చెందినవారు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాల్లోని మహిళలు రోజుకు దాదాపు 7 నుండి 8 గంటలపాటు పనిచేస్తున్నారు. నెలకు రూ.3 వేల మాత్రమే అతి తక్కువ వేతనంతో వెట్టిచాకిరీ చేస్తున్నారు. రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్ ధరలు భారీగా పెరుగుతున్నాయి. దీనికితోడు నెలల తరబడి వేతనాలు, బిల్లులు పెండింగ్‌లో ఉంటుండడంతో కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి.

కృష్ణాజిల్లా గన్నవరం మండలంలో ఎనిమిది జిల్లా పరిషత్ పాఠశాలలు, 45 ఎంపిపి పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో 4,500 మంది వరకు విద్యార్థులున్నారు. వారికి మధ్యాహ్న భోజనం వండి పెట్టేందుకు 100 మంది మహిళా కార్మికులు పనిచేస్తున్నారు. పారిశుధ్య కార్మికుల కింద 50 మంది ఉన్నారు. హైస్కూళ్లలో 9, 10 తరగతుల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.9.20 మేర ప్రభుత్వం నుండి బడ్జెట్ ఇస్తుంది. ప్రైమరీ పాఠశాలల్లోని విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.6.29 చొప్పున ఇస్తోంది. మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు చూస్తుంటే మండిపోతున్నాయి. పామ్ ఆయిల్ కిలో రూ.150, కందిపప్పు రూ. 160 ధరలు ఉన్నాయి. కూరగాయలు కిలో రూ.40 నుంచి రూ.50 వరకు ధర పలుకుతున్నాయి. రోజురోజుకూ ధరలు పెరిగిపోతున్నాయి. గ్యాస్ సిలిండర్ రూ.750. హైస్కూళ్లలో రోజుకు ఒక గ్యాస్ సిలిండర్ చొప్పున 25 రోజులకు 25 సిలిండర్లు (మిగతా 2లో)

ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలి : లలిత, గొల్లనపల్లి

డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం కార్మికులకు పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలి. ప్రతి నెలా 5వ తేదీలోపు వేతనాలు, బిల్లులు విడుదల చేయాలి. ముఖ్యంగా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలి. ఒక్కో విద్యార్థికి రూ.20 చెల్లిస్తే వంట చేయడం ఇబ్బంది లేకుండా ఉంటుంది. ముఖ్యంగా ప్రభుత్వం వంట కార్మికులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి.



కనీస వేతనం రూ.10 వేలు ఇవ్వాలి : వజ్రం, ముస్తాబాద

కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కనీసం రూ.10 వేల కనీస వేతనం ఇవ్వాలి. గత 18 ఏళ్లుగా గౌరవ వేతనం పెంపుదల కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నాం. నెలకు రూ.3 వేలు ఇస్తున్నారు. ఇది ఎందరూ చాలడంలేదు. బయట పనులు చేసుకునే వారు రోజుకు సుమారు రూ.500 వరకు సంపాదిస్తున్నారు. నెలలో సగటున 20 రోజులు పని చేసినా రూ.10 వేలు వస్తుంది.



నేడు అచ్యుతానందన్‌కు నివాళి

ప్రజాశక్తి - విజయవాడ : కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పూర్వ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వి.ఎస్. అచ్యుతానందన్‌కు నివాళి అర్పించే కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు నగరంలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరుగుతుంది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొంటారు.

పరిరక్షణ కమిటీ ఆధ్వర్యాన శాతవాహన కళాశాలలోకి

పూర్వ విద్యార్థుల ప్రవేశం

బోధనకు, అడ్మిషన్లకు శ్రీకారం

ప్రజాశక్తి - విజయవాడ, అర్బన్ : లోక్ అదాలత్ తీర్పును అడ్డం పెట్టుకుని శాతవాహన కళాశాలను ఆక్రమించుకుని కొన్ని భవనాలను రాత్రికి రాత్రి కూల్చి వేసిన ఘటనపై వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్న పూర్వ విద్యార్థులు సోమవారం కళాశాల ఆవరణలోకి ప్రవేశించారు. డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కళాశాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యాన పూర్వ విద్యార్థులు, వామపక్షాలు, విద్యార్థి సంఘాల సమన్వయంతో కళాశాల సొసైటీ సభ్యుల సహకారంతో ప్రదర్శనగా వెళ్లి కళాశాల సెక్యూరిటీతో గేటు తాళం తీయించి లోనికి ప్రవేశించారు. కొద్ది సేపు ధర్నా చేపట్టారు. సూర్యారావు పేట సిఐ ఆలీ అడ్డుకునే ప్రయత్నం చేశారు. కళాశాల సొసైటీ అధ్యక్షులు పిన్నమనేని కృష్ణమోహన్, పరిరక్షణ కమిటీ అధ్యక్షులు వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తమను అడ్డుకునే హక్కు లేదని కోర్టు ఉత్తర్వులు చూపించగా సిఐ తిరిగి వెళ్ళిపోయారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ఉద్రిక్తత జరిగింది. అనంతరం కళాశాల అధ్యాపక సిబ్బంది గదులను శుభ్రం చేయించి ద్వితీయ ఏడాది డిగ్రీ విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా డిగ్రీలో చేరే వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి కుమార స్వామి, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐ.రాజేష్, వైసిపి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.రవిచంద్ర, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కె.పోలారి, మహిళా సంఘం కార్యదర్శి పి.పద్మ, పరిరక్షణ కమిటీ కన్వీనర్ డి.విష్ణువర్ధన్ (మిగతా 2లో)

ముగిసిన పిఎన్ఎం శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్ర ప్రజానాట్యమండలి ఎన్టీఆర్ జిల్లా శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది. మూడు రోజులపాటు శిక్షణ సాగింది. చివరి రోజున మూడు లఘునాటికలు, మూడు డాన్సులు, పాటలపై శిక్షణ ఇచ్చారు. మూడు రోజుల్లో 90 మంది మహిళలు హాజరయ్యారు. శిక్షణా శిబిరానికి ప్రిన్సిపాల్‌గా ఆషా వ్యవహరించారు. పి.అప్పన్న, తోట శ్రీదేవి శిక్షణ ఇచ్చారు. పిఎన్ఎం కవి, జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, తోటా లక్ష్మి, ఆంద్ర దేవి, లాస్య పాల్గొన్నారు.



నేడు సత్య హరిశ్చంద్ర నాటకం ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మక సమితి సౌజన్యంతో శ్రీ విజయ కనక దుర్గ కళా నాట్యమండలి వారి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 22వ తేదీ సాయంత్రం 6 గంటలకు సత్య హరిశ్చంద్ర నాటకం ప్రదర్శించనున్నారు. గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానంద కళావేదికలో ఈ నాటకాన్ని ప్రదర్శించనున్నారు.

అర్జీల స్వీకరణ

పజాశక్తి - విజయవాడ : నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రజల నుంచి 169 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వి నాంచారరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

విఎంసి కార్యాలయంలో

విఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ నిర్వహించారు. మొత్తం 17 ఫిర్యాదులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె అర్జునరావు, జాయింట్ డైరెక్టర్ అమత్ డాక్టర్ కేబిఎన్ఎస్ లత, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యకుమారి,పి సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

సిపి కార్యాలయంలో

నగరంలోని పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 72 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి తదితరులు పాల్గొన్నారు.

23న పాత టెంట్లు, సామాన్లు వేలం

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా కమిషనరేట్ పరిధిలోని పోలీసు ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో వాడిన టెంట్లు, ప్లాస్టిక్ సామాన్లు, వస్తువులకు ఈనెల 23వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సిఎఆర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. సిటీ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్‌లో జరిగే ఈ వేలంలో పాటదారులు నేరుగా పాల్గొనాలని కోరారు.

మొదటిపేజీ తరువాయి

పూర్వ విద్యార్థుల ప్రవేశం

ప్రచార కార్యదర్శి మోతుకూరి అరుణకుమార్, వల్లూరు నాగబాబు, రవికిరణ్, సైనుద్దీన్, సొసైటీ ఉపాధ్యక్షులు వి సాంబిరెడ్డి, ప్రణీత, పి.కష్ణ, రవీంద్ర, రమణ పాల్గొన్నారు.

అడ్మిషన్ల స్వీకరణ

శాతవాహన కళాశాలలో డిగ్రీ బిఎ, బికాం, బిఎస్‌సి కోర్సుల్లో ప్రవేశానికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని వైస్ ప్రిన్సిపాల్ కుందేటి కోటేశ్వరరావు తెలిపారు. పేద విద్యార్థులకు తక్కువ మొత్తం ఫీజులు మాత్రమే వసూలు చేస్తామని తెలిపారు.

వెట్టిచాకిరీ...అరకొర వేతనాలు...

కావాలి. గ్యాస్ సిలిండర్ల ఖర్చు నెలకు రూ.18,750 అవుతోంది. కార్మికులకు ఇది మోయలేని భారంగా ఉంది. ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. ఇక కూరగాయలు, సరుకులకు వేలల్లో ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థులకు ఇచ్చే బడ్జెట్ చాలక వంట ఏజెన్సీ కార్మికులు అప్పులు తెచ్చి ఖర్చు పెట్టాల్సి వస్తోంది. భవిష్యత్తులో ప్రభుత్వం తమను పర్మినెంట్ చేయకపోతుందా, సౌకర్యాలు కల్పించకపోతుందా అన్న ఆశతో భోజన కార్మికులు ముందుకు సాగుతున్నారు. అయితే పాలకులు మాటలు చెప్పడం తప్ప చేతల్లో వీరికి న్యాయం చేయడం లేదనే వాదన ఉంది. ముఖ్యంగా గౌరవ వేతనం రూ.3 వేల నుండి రూ.10 వేలకు పెంచాల్సిన అవసరం ఉంది. విద్యార్థులకు ఇచ్చే బడ్జెట్ ఒక్కొక్కరికి రూ.20లకు పెంచాలి. ప్రతినెలా 5వ తేదీన బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఇవన్నీ చేస్తే వంట ఏజెన్సీ కార్మికులకు న్యాయం జరుగుతుంది. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి వంట ఏజెన్సీలకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఈ పథకంలో ఎదురవుతున్న ఇబ్బందులను పలువురు మధ్యాహ్న భోజన కార్మికులు వివరించారు.

అక్షయపాత్ర వద్దు : సుందరి, సూరంపల్లి,



అక్షయపాత్ర వారితో భోజనం సరఫరా చేయకుండా వంట కార్మికులను కొనసాగించాలి. అక్షయపాత్ర వారు భోజనం సరఫరా చేస్తున్న ప్రాంతాల్లోని పాఠశాలల్లో పనిచేసే వర్కర్ల వేతనాలు బ్యాంకు అకౌంట్లోనే వేయాలి. ధరల పెరుగుదలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ఛార్జీలు కనీసం రూ.20 ఇవ్వాలి. కళాశాల విద్యార్థులకు రూ.40 మెనూ ఛార్జి ఇవ్వాలి. వంట చేసేటప్పుడు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అందువల్ల కార్మికులకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలి. పాఠశాలల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాటుచేయాలి. ప్రమాదవశాత్తూ చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి. పథకం అమలుకు కనీస మౌలిక వసతులు కల్పించారు. వంట షెడ్లు, మంచినీరు, గ్లౌజులు, మాస్కులు, యాప్రాన్ సదుపాయాలు ఏర్పాటు చేయాలి.

మహారాజశ్రీ మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No. 786/2024 in I.A.No. 333/2024 in A.S.No. /2024

Between:
శ్రవణం శివరామ ప్రసాద్
- పిటీషనరు / పిటీషనరు / అప్పిలెంట్
మరియు
పి.వి. సాంబశివరావు
- రెస్పాండెంట్ / రెస్పాండెంట్ / రెస్పాండెంట్

To: పి.వి. సాంబశివరావు
(రెస్పాండెంట్ / రెస్పాండెంట్ / రెస్పాండెంట్)
తండ్రి: గోవర్ధన్, హెల్పర్, గ్రేడ్-2, ఫ్యూన్, మెకానికల్ సెక్షన్, T.No. 48810
రాయనపాడు వ్యాగన్ వర్క్‌షాపు, గుంటుపల్లి, విజయవాడ రూరల్, యన్.టి.ఆర్.జిల్లా.

పై అన్ నంబర్లు అప్పీలులో పిటీనరు / అప్పిలెంట్ I.A.No. 786/2024 in I.A.No. 333/2024 in A.S.No. /2024 లో పై కోర్టు వారి నుండి అనేక సార్లు రెస్పాండెంట్ / రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుట వలన శ్రీ కోర్టు వారు పై I.A.No. 786/2024 in I.A.No. 333/2024 in A.S.No. /2024 నందు మీకు నోటీసు జారీ నిమిత్తము పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసియున్నారు. కావున ది. 01.08.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయముగా గాని లేదా అడ్వకేట్ ద్వారా గాని సదరు కోర్టు వారి ఎదుట హాజరు కావలసినది, లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించగలరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆదేశానుసారము)

ఇట్లు
మురల గిరి, M.A.,B.L., అడ్వకేట్
పిటీషనరు / అప్పిలెంట్ తరుపున న్యాయవాది
ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, బందర్ రోడ్, కానూరు, విజయవాడ-7. ఫోన్: 9440326274
వాయిదా తేది: 01.08.2025

IN THE COURT OF THE 3RD ADDITIONAL DISTRICT JUDGE AT : KAKINADA, KAKINADA DISTRICT
A.S. No. 203/2024

Between:
MOKA SUBBA LAKSHMI
...Appellant
and
KASI SAROJA AND 3 OTHERS
...Respondents

R4 : Kakara Sujatha, W/o. Rajandra Babu, Hindu, Female, 60 Years, House Wife, H.No.12, New Housing Board Colony, Machilipatnam, Machilipatnam Dist, Court Limits.
...4th Respondent

పై నెంబరు అప్పీలు దావాలో 4వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది. 31-07-2025** తేదీ నాటికి వాయిదా వేసియున్నారు. కావున సదరు రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా కానీ, ప్లీడరు గారి ద్వారా కాని హాజరయ్యి మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

MVJR ASSOCIATES,
BINDU SREE VEMURI
Advocate
#70-7-16/9, T.S.R. Nagar, Road No.2
Beside Alayam Homes, Kakinada- 533005,
Cell: 9491624206, 9346677673

CHANGE OF NAME

I, **PRUDHIVI UMA SUBRAMANYAM,** (Old Name), S/o. Prudhivi China Kota Subba Rayudu, R/o. D.No. 11/163-18, Brahmapuram, Ward No. 22, Pedana, Krishna Dist. - 521 366, A.P. I, declare that I, have changed my name as **PRUDHIVI UMA SUBRAHMANYAM** (New Name). Here after my name is known and called as **PRUDHIVI UMA SUBRAHMANYAM.**

ఒరిజినల్ దస్తావేజు పోయినది

కృష్ణాజిల్లా పెనమలూరు మండలం యలంకుదురు గ్రామం కాపురస్తులు బోడా హేమంత్, తండ్రి శ్రీనివాసరావు, వయసు. 31 సంవత్సరాలు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం, ఇంటి స్థలం కు సంబంధించిన ఒరిజినల్ గిఫ్ట్ డీడ్ దస్తావేజు నెంబర్ 1568/1989 (ఏలూరు, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్) లో రిజిస్టర్డ్ కాబడిన దస్తావేజు, ది 15-07-2025 న, కానూరు సెంటర్ వద్ద జిరాక్స్ తీస్తుండగా నా హ్యాండ్ బ్యాగ్ తో పాటు పోయింది. దొరికిన వారు దయచేసి ఈ ఫోన్ నంబర్ కి (6302383269) కాల్ చేయగలరు.అందచేసి తగిన బహుమతి పొందగలరు.

బోడా హేమంత్, తండ్రి.శ్రీనివాసరావు
డోర్.నం.19-143, ఫ్లాట్ నం.FF-3,
ఫస్ట్ ఫ్లోర్, మాదు తిరుపతిరావు నగర్,
యలంకుదురు గ్రామం,
పెనుమలూరు మండలం, కృష్ణా జిల్లా.

వేలం ప్రకటన
మహారాజశ్రీ నూజివీడు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)
ఇ.పి.నెం.21/22
ఇన్
ఓ.యస్.నెం.42/2021

బిట్వీన్ :
కుక్కడపు సత్యనారాయణ ...డి.హెచ్.ఆర్
మరియు
ఎరువ వేణుగోపాల్‌రెడ్డి
ఎరువ సుబ్బారెడ్డి ...జె.డి.ఆర్.

కృష్ణాజిల్లా, (ప్రస్తుత ఎన్టిఆర్ జిల్లా) విస్సన్నపేట సబ్‌రిజిష్టార్ వారి యిలాకా, రెడ్డిగూడెం మండలము, రుద్రవరం గ్రామము ఆర్.యస్.నెం.52, డోర్‌నెం.1-6 దాఖలా 250 చదరపు గజముల స్థలము మరియు అందులో గల బిల్డింగ్ పై తెలిపిన 2వ జెడిఆర్స్ యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములో వుండి ఈ డిక్రీ బాకీ క్రింద జప్తు చార్జీ కాబడి, వేలం కావలసియున్న ఆస్థికి హద్దులు :
తూర్పు : ఎరువ వెంకటరెడ్డి గారి ఇల్లు ఇండ్ల స్థలము
దక్షిణం : ఎరువ వెంకటరెడ్డి గారి ఆస్థి
పడమర : పంచాయితీ రోడ్డు
ఉత్తరం : వనమా పూర్ణ చంద్రరావు గారి ఆస్థి
DHr విలువ : 2000000/-
అమీనా విలువ : 3100000/-

పైన తెలిపిన ఆస్థిని శ్రీకోర్టు వారు ది.31-7-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు కోర్టులో బహిరంగ వేలం వేయుదురు. కావున కావల్సిన వారు పాడుకొనవచ్చును.
(కోర్టు ఉత్తర్వుల ప్రకారం)

మడుపల్లి మధు రవిశంకర్
న్యాయవాది. సెల్: 9441175909

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ,రాజమహేంద్రవరం
O.S.No.73/2021

Between:
Pala Sai Nageswara Rao,
..Plaintiff
and
Yanamandra Durga Prasad (died)
And Others
...Deffendants

2) Yanamandra Srirama Lakshmi, w/o.late Y. Durga Prasad, Hindu, aged 47 years, D.No. 23-21-25, NRP Road, Mudhigonda Vari Street, Satyanarayanapuram, Vijayawada.
3) Yanamandra Vishnu Viswateja, S/o.late Y. Durga Prasad, Hindu, aged 25 years, D.No. 23-21-25, NRP Road, Mudhigonda Vari Street, Satyanarayanapuram, Vijayawada.
4) Yanamandra Lakshmi Radha Vyshnavi D/o.late Y. Durga Prasad, Hindu, aged 23 years, D.No. 23-21-25, NRP Road, Mudhigonda Vari Street, Satyanarayanapuram, Vijayawada.
2,3,4 Deffendants

పై నంబరు దావాలో మొదటి ప్రతివాది మరణించగా మిమ్ములను వారసులుగా చేర్చుమన్న దావాలో 2,3,4, డెఫెండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 11-08-2025** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావా లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవెను. లేని యెడల సదరు దావా మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

VADREVU.V.S.S.మల్లపరాజు
రాజమండ్రి అడ్వకేట్,రాజమండ్రి
17-07-2025 సెల్:9866176772

ప్రకటన
మహారాజశ్రీ కృష్ణాజిల్లా 9వ అదనపు న్యాయమూర్తి వారి కోర్టు, మచిలీపట్నం లో
GWOP No. 76 OF 2024
మైనరు కొమ్మూరి దీక్షిత, 9 సం.లు, సంరక్షులు తండ్రి కొమ్మూరి సత్య వెంకట రఘునాథ్ దాఖలు చేసిన పిటీషన్

మధ్య
కొమ్మూరి దీక్షిత ..... పిటీషనరు
మరియు
నిల్ .... . రెస్పాండెంట్

పై పిటీషన్లోని పిటీషనరు తన కుమార్తె మైనరు వయస్సు 9 సం.లు, కొమ్మూరి దీక్షితకు సంబంధించిన ఆస్తిని అమ్ముట కొరకు అనుమతి కోరుచూ పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్పై కొమ్మూరి దీక్షితకు సంబంధించిన ఆస్తిని అమ్ముటలో ఎవరికైనా అభ్యంతరములు, హక్కులు వున్న యెడల ది.05-08-2025 న ఉదయం గం.10.30 లకు పై కోర్టు వారి ముందు హాజరై పై కోర్టు వారికి తమ అభ్యంతరములు స్వయంగా గానీ, వారి న్యాయవాది గారి ద్వారా గానీ తెలుపుకొనుటకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

షెడ్యూలు ఆస్తి:- కృష్ణాజిల్లా, మచిలీపట్నం స.రి వారి యిలాకా, మచిలీపట్నం మండలం, సుల్తానగరం గొల్లపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని, యస్.యన్. గొల్లపాలెం గ్రామములో వున్నటువంటిన్నీ, ఆర్.యస్. నెం.92-6 రులో య.1-00ట్లు స్థిరాస్తి శేరీ పల్లం భూమికి హద్దులు.
తూర్పు: తలుపుల సరస్వతి గారి భూమి
దక్షిణం: కొమ్మూరి మోహన మురళీకృష్ణ ప్రసాద్ గారి భూమి
పడమర: కోన భాస్కరరావు వగైరాల భూమి
ఉత్తరం : తలుపుల సరస్వతి వగైరాల భూమి

కోర్టు అనుమతితో
కోట మెహర్ ప్రసాద్
మచిలీపట్నం **అడ్వకేట్, మచిలీపట్నం.**
ది.21-07-2025 **ఫోన్ నెం.9440772309**

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...
O.S No: 317/2018

కొర్నేపాటి ఉదయలక్ష్మీ .... వాది
మరియు
రాయపూడి లక్ష్మీనారాయణ వగైరాలు ...ప్రతివాదులు

To,
డాక్టర్ చుక్కపల్లి కమల్ తేజ S/o మనోహర్ R/o ఫ్లాట్ నెం.466, గెలాక్సీ హైట్స్, వినాయకుని ఆలయం ప్రక్కన, శ్రీరామచంద్ర నగర్, విజయవాడ.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారి నుండి మీకు అనేక పర్యాయములు నోటీసులు జారీ చేయించగా మీరు నోటీసులు తీసుకొనని కారణంగా ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది. 25-07-2025 న వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం 10-30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది. 25-07- 2025.

ఇట్లు.
శ్రీ బి అనిల్ కుమార్,
వారి తరపు న్యాయవాది,
నరసరావుపేట,
పల్నాడు జిల్లా.

SSC, B.Tech సర్టిఫికెట్స్ పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ వాస్తవ్యులు పొన్నెకంటి ఆదిత్య చక్రవర్తి,తండ్రి గోపాలకృష్ణ సంబంధించిన 1) SSC 10th Class, B. Tech ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి. SSC 10th Class Rol No. 1912124392, SS 196496. 2) B.Tech-Industrial Biotechnology- Bharath Institute of Higher Education and Research. - Roll No.U21BT010-1st semester to 6th semester marks sheets. జులై 17వ తేదీన రైతు పేట ఇంటి నుండి గాంధీ సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం బైక్‌పై వెళు తుండగా పైసర్టిఫికెట్స్ జారిపోయినవి. సదరు ఒరిజినల్ సర్టిఫికెట్లు దొరికిన వారు సెల్ నెంబర్స్ 9492716468, 9989688901 సంప్రదించి అందజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

IN THE COURT OF THE XVI ADDI-TIOANL DISTRICT AND SESSIONS JUDGE: NANDIGAMA
M.V.O.P.NO. 5 OF 2025

Between:
Shaik Subhani And another
... PETITIONERS
And
Mudraboyina Vamsi Krishna and another
...RESPONDENTS

R-1 :- Mudraboyina Vamsi Krishna., S/o Srinu, Hindu, Aged About 20 years, Driver of Auto bearing No. AP16TQ0071, R/o Indira Colony, Satyanarayanapuram Village, Ibrahimpatnam Mandal, NTR Distric.

పై నెంబరు M.V.O.P లో మీరు 1వ రెస్పాండెంట్ అయివుండి మీకు పలు మార్లు నోటీసులు పంపించి యున్నను నోటీసులు అమలు జరగనందున. శ్రీ కోర్టు వారు 1వ:రెస్పాండెంట్ అయిన మీకు నోటీసును పత్రికా ప్రచురణ ద్వారా అమలు చేయుటకుగాను ది. 28.07.2025 వ తేదినకు వాయిదా ఇచ్చి వున్నారు. కావున పైన తెలిపిన తేదిన మీరు స్వయముగా గాని లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు శ్రీకోర్టు వారికి తెలియ చేసుకోనగలరు. లేని యెడల తమ పరోక్షమందు తీర్మానించెదరని తెలియపర్చుటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

ఇట్లు
షేక్ కరిముల్లా, ఎస్.ఆషా లత,
షేక్ సమీర్ బడేమియా, షేక్ జాన్ బాషా
న్యాయవాదులు, నందిగామ
సెల్ నెం.9949119011

IN THE COURT OF THE XVI ADDITIOANL DISTRICT AND SESSIONS JUDGE: NANDIGAMA
M.V.O.P.NO. 77 OF 2024

Between:
Mungi Aseervadam And others.
.... PETITIONERS.
And
Motaparthi Nirmala Prabhu and 2 others.
...RESPONDENTS.

R-2 :- Kosaraju Sitaramaraju., S/o Venkateswara Rao, Hindu, Aged About 50 years,Owner of the Trolley bearing No. AP 26 TT 1779, R/o D. No. 21-11-15/8c, Mallempalli Vari Street, Madhura Nagar, Vijayawada Urban, Vijayawada, NTR District.,

పై నెంబరు M.V.O.P లో మీరు 2వ రెస్పాండెంట్ అయివుండి మీకు పలు మార్లు నోటీసులు పంపించి యున్నను నోటీసులు అమలు జరగనందున. శ్రీ కోర్టు వారు 2వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసును పత్రికా ప్రచురణ ద్వారా అమలు చేయుటకుగాను ది. 28.07.2025 వ తేదినకు వాయిదా ఇచ్చి వున్నారు. కావున పైన తెలియ చేసిన తెదినకు మీరు స్వయముగా గాని లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు శ్రీకోర్టు వారికి తెలియ చేసుకోనగలరులేని యెడల తమ పరోక్షమందు తీర్మానము చేయబడును.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో//

ఇట్లు
షేక్ కరిముల్లా, ఎస్.ఆషా లత,
షేక్ సమీర్ బడేమియా, షేక్ జాన్ బాషా
నందిగామ **న్యాయవాదులు, నందిగామ**
తేదీ :14.7.2024. **సెల్ నెం.9949119011**

నిరుపయోగంగా వైఎస్ఆర్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం



ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రజల ఆరోగ్య రక్షణకు నాణ్యమైన వైద్యం అందించాలని సదుద్దేశంతో ఏర్పాటు చేసిన వైయస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం నిరుపయోగంగా మారింది.. లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసే పక్కా భవనం అలంకార ప్రాయంగా మిగిలింది. లక్షలాది రూపాయలు నీటిలో పోసిన పన్నీర్ లాగా మిగిలాయి.మండల పరిధిలోని చల్లపల్లి మండలం కొత్త మాజేరులో 20.80 లక్షల రూపాయల వ్యయంతో పక్కా భవనం గత ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించినా నేటి వరకు తలుపులు తెరుచుకోక పోవటంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, రోగులకు నాణ్యమైన వైద్యం అందించేందుకు గ్రామంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం దాదాపు అన్ని వసతులతో నిర్మాణం పూర్తయినా వైద్య అధికారులు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోందని వాపోతున్నారు. మాజేరు పంచాయతీ పరిసర ప్రాంతాలలోని రామ కండెం, పల్లెపాలెం, పాత మాజేరు, పచార్లంక, జీలగలగండి, భోగిరెడ్డిపల్లి గ్రామాలలోని ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రంలో రోగులను పరీక్షించి ఉచిత మందుల అందించవలసి ఉన్నది. కానీ పక్కా భవనాన్ని వదిలిపెట్టి చిన్నపాటి గ్రంథాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మందులు అందించడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాలలోని పేద ప్రజలు వైద్య సేవ కోసం దూరప్రాంతమైన మచిలీపట్నం, చల్లపల్లి వెళుతున్నారు. దీంతో రోగులకు సమయం, ధనం వథా అవుతోంది. ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభిస్తే డబ్బు ఖర్చు తగ్గుతుందని, సమయం ఆదా అవుతుందని గ్రామస్తులు అంటున్నారు. పక్కా భవనంలో విద్యుత్ మీటర్, వాటర్ ట్యాంక్, టైల్స్ వేయకపోవడం వలన వైద్యశాఖ వైయస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని స్వాధీనం చేసుకోవటం లేదని ఆరోగ్య సిబ్బంది అంటున్నారు. అన్ని వసతులతో కూడిన ఆరోగ్య కేంద్రంలో పేదలకు వైద్యం అందించేందుకు అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యకర్త నివాసం, మందుల గదులు ఏర్పాటు చేశారు. అయినా ఆరోగ్య కార్యకర్త అద్దె ఇంట్లో ఉంటూ, అద్దె భవనంలో ఆసుపత్రి నడపటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆరోగ్య కేంద్రాన్ని స్వాధీనం చేసుకొని గ్రామీణ ప్రాంతంలోని రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరుతున్నారు



ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం

ఉప్పులూరు పిఎసిఎస్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం ఉప్పులూరు వ్యవసాయ సహకార అధ్యక్షులుగా ఎన్నికైన పడవల మధుసూదనరావు, డైరెక్టర్లుగా పరసా సురేష్,వెంగల దుర్గా భవానిలు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. వీరికి పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ ,మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి ఏ సహకారం కావాలన్న అందుబాటులో ఉంటానని ఎంఎల్ఎ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నే దానయ్య, ఎంపీపీ నేరసు రాజలక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఫార్మసీ కాలేజీకి సావిత్రిబాయి పూలేగా నామకరణం చేయాలని వినతి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వ విద్యాలయంలో నూతనంగా నిర్మించిన ఫార్మసీ కాలేజీకి స్వర్గీయ సావిత్రిబాయి పూలే నామకరణం చేయాలని ఉపకులపతి కూన రాంజీ కి సోమవారం బీసీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు చెందిన స్త్రీ విద్య కోసం ఎనలేని కషి చేసి భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయునిగా సావిత్రిబాయి పూలే గుర్తింపు పొందారన్నారు. దీనిపై ఉపకులపతి ఆచార్య కూన రాంజీ సానుకూలంగా స్పందించారని సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నీక్కు రాధాకష్ణ, కొండేటి మోహన్, ఎం.రామరాజు, అన్సారి, భోగి రెడ్డి సుభాని, పి.సాంబశివ పాల్గొన్నారు.

మహాసభల కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ :ఈనెల 27, 28 తేదీలలో నెల్లూరులో జరిగే ఆంధ్రప్రదేశ్ వడ్డెర వత్తిదారుల సంఘం ప్రథమ రాష్ట్ర మహాసభల కరపత్రాలను గుడివాడలో సోమవారం ఆ సంఘ నాయకులు పంపిణీ చేశారు. సంఘం జిల్లా కన్వీనర్ చంద్రగిరి శివ నాగమల్లేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు ఉప్పతల ఏడుకొండలు, ఉపాధ్యక్షులు రేపానికొండ, సహాయ కార్యదర్శి తమ్మిశెట్టి నాగ, బండి శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు బహుమతి అందజేత

ప్రజాశక్తి-ఉంగుటూరు : విలువలతో కూడిన విద్యకు నెలవు ప్రభుత్వ పాఠశాలలని అద్దంకి ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ బి. విజయరాజు అన్నారు. మండల కేంద్రమైన ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో గత విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన బాలిక దాసరి బిందు (508 మార్కులు)కు ఉంగుటూరు మండలం ఎలుకపాడు గ్రామానికి చెందిన మున్నంగి ఏసేబు, వజ్రమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి పెద్ద కుమారుడు మున్నంగి ఇమ్మానియేలు వారి కుటుంబ సభ్యులు రూ. 5,000లు, మున్నంగి ఇమ్మానియేలు జ్ఞాపకార్థం ఆయన చిన్న కుమార్తె, అల్లుడు బి. హదసా, బి.విజయ రాజు రూ.5,000లు మొత్తం రూ.10,000లు నగదు ప్రోత్సాహక బహుమతిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. చదువులో విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీపడాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని సిహెచ్ అనిత, దాతలు మున్నంగి శాంతకుమారి, బి. హదసా, మున్నంగి జోసఫ్ హెన్ని, పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పులి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి నగదు బహుమతి అందిస్తున్న దృశ్యం

మార్గదర్శకురాలు హేమలతకు సత్కారం

ప్రజాశక్తి-చల్లపల్లి : పి4 పథకంలో మార్గదర్శకురాలిగా తన పేరును నమోదు చేసుకుని నిరుపేద కుటుంబాన్ని దత్తత తీసుకున్న పారిశుధ్య కార్మికురాలు పల్లికొండ హేమలత స్ఫూర్తిదాయకురాలని అవనిగడ్డ నియోజకవర్గం ప్రత్యేక అధికారి పి.సాయిబాబు అన్నారు. చల్లపల్లి మండలం,పురిటిగడ్డకు చెందిన నిరుపేద వద్ధురాలు చిర్ల కనికరమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకొని ఆమెకు నిత్యావసర వస్తువులు అందించిన పురిటిగడ్డ ప్రాథమిక పాఠశాలకు చెందిన పారిశుధ్య కార్మికురాలు పల్లికొండ హేమలతను సోమవారం పురిటిగడ్డ పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాయిబాబు మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలకు సాయం అందించాలనే ఆలోచన ఉన్న ప్రతి ఒక్కరికి పి ఫోర్ పథకం మంచి వేదిక అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు తోడుగా సమాజంలో సంపన్న కుటుంబాలు నిరుపేదలకు చేయూతనిస్తే ఆంధ్రప్రదేశ్ ను పేదరికం లేని రాష్ట్రంగా చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణ, ఎంఈఓ పి.వెంకటేశ్వరరావు,సర్పంచ్ ఎం.రమ్య, ఎంపీటీసీ ఆర్. ఆకమ్మ, పంచాయితీ ఈవో శైలజ పాల్గొన్నారు.



హేమలతను సత్కరిస్తున్న అధికారులు

అడుగుకో గొయ్యి.. వాహనదారులకు ఇక్కట్లు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పాల కేంద్రం వద్ద రోడ్డు ధ్వంసం అయింది. అడుగుకో గొయ్యి పడి వానలకు గోతుల్లో నీరు నిలిచి వాహనాలు వెళితే బురద నీరు పాదచారులపై పడుతోంది. దీంతో వాహన చోదకులు పాదచారులు తీవ ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఆగిరిపల్లి వెళ్లేందుకు ఇది ప్రధాన రహదారి. పాల కేంద్రం వద్ద నిత్యం వందల మంది రైతులు పాలు పోయడానికి వస్తుంటారు. భారీ వాహనాలు వెళ్తాయి. భారీ లోడు వాహనాల దెబ్బకు రోడ్డంతా గోతులు పడిపోయింది. ద్విచక్ర వాహనాలు గోతుల్లో పడి గాయపడుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుపై గోతులను పూడ్చి కొత్త రోడ్డు వేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



గోతులు పడిన రోడ్డు



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి ధీరజ్ వినీల్

అంతర్ రాష్ట్ర బైక్ దొంగలు అరెస్టు

- 14 బైక్‌లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న బైక్‌లు

ప్రజాశక్తి - గుడివాడ : అంతర్ రాష్ట్ర ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.6 లక్షల 50 వేల విలువ గల 14 బైక్‌లను అదుపులోకి తీసుకున్నట్లు డియస్‌పి ధీరజ్ వినీల్ తెలిపారు. సోమవారం స్థానిక 1టౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో 1టౌన్ సి.ఐ శ్రీనివాస్‌తో కలసి డియస్‌పి ధీరజ్ వినీల్ మాట్లాడుతూ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ గౌతమ్‌కుమార్ పోలీసు స్టేషన్ సిబ్బందితో కలసి టీమ్‌గా ఏర్పడి ఏలూరురోడ్డులో బైక్‌లను తనిఖీ చేస్తుండగా కోరదల యేసు, చిలకంటి రంగారావులు అనుమానాస్పందంగా బైక్‌లను వెనక్కు తిప్పుకుని పారిపోవడానికి ప్రయత్నింస్తుడంగా అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. 14 బైక్‌లను వివిధ ప్రాంతాలలో తాకట్టు పెట్టినట్లు తెలుసుకుని వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. దొంగతనాలకు పాల్పడుతున్న ఒకరు ఆటో డ్రైవర్, మరో ఒక్కరు తాపి మేస్త్రిగా పనిచేసున్నట్లు తెలిపారు. ఆటస్థలాలలో, ఆసుపత్రులలో, ఇళ్ళవద్ద పార్కింగ్ చేసిన బైక్‌లను మారు తాళాలతో దొంగతనాలు చేస్తున్నట్లు వారు విచారణలో తెలిపారన్నారు. వీరు ఏలూరు, గుంటూరు, ప్రకాశం, కృష్ణాజిల్లాలో ఎక్కువగా బైక్‌లు దొంగతనాలు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో పలువురు కానిస్టేబుల్స్‌కు రివార్డు నగదును అందజేశారు.

నాంచారయ్యకు ఎంఎల్ఎ నివాళి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం మేళ్లమర్తిలంకలో టీడీపీ గ్రామ అధ్యక్షులు కూరేటి నాంచారయ్య (78) మృతి చెందారు. సోమవారం ఉదయం ఆయన భౌతిక కాయాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నాంచారయ్య మనుమడు, జనసేన పార్టీ మోపిదేవి మండల నాయకుడు కూరేటి రాఘవను ఎమ్మెల్యే పరామర్శించారు. టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు భోగిరెడ్డి సాంబయ్య తదితరులు నివాళులు అర్పించారు

డ్రైనేజీల్లో గుర్రపుడెక్క తొలగింపు

ప్రజాశక్తి చల్లపల్లి : చల్లపల్లి మండలం పుచ్చగడ్డలో చిల్లలవాగు మీడియం డ్రైనేజీ వంతెన, కొత్త మాజేరులో గుండేరు మేజర్ డ్రైనేజీ వంతెన, ఘంటసాల మండలం దేవరకోట వద్ద గుండేరు వంతెనల వద్ద జరుగుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు పరిశీలించారు. దేవనబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గుండేరు, చిల్లలవాగు వంతెనల వద్ద గుర్రపు డెక్క తొలగింపు పనులు రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. డ్రైనేజీ శాఖ డీఈఈ జే.బాబూ నాయక్, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, జలవనరుల శాఖ క్వాలిటీ కంట్రోల్ డీఈఈ సీహెచ్ విశ్వ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - పామర్రు : గుడివాడకు చెందిన కే.అలివేలు మంగ అనే నిరుపేద వృద్ధురాలికి పామర్రు మండలం కొండాయపాలెంకు చెందిన మనం- వనం ఫౌండేషన్ డైరెక్టర్ పెనుమాల శ్రీనివాసరావు పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సానుకూలంగా స్పందించకుంటే సమ్మె కొనసాగింపు

ప్రజాశక్తి - విజయవాడ : మునిసిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పట్ల హేతుబద్ధంగా, న్యాయసమ్మతంగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, లేనట్లయితే ఉద్యమాన్ని కొనసాగించడం జరుగుతుందని ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మునిసిపల్ కార్మికుల సమ్మె సోమవారం నాటికి 27వ రోజుకు చేరింది. వేలాది మంది మునిసిపల్ కార్మికులు ధర్నా చౌక్‌కు చేరుకొని తమ సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానుద్దేశించి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ...గత 27 రోజుల నుంచి అనేక ఇబ్బందులు, నష్టాలు, వత్తిడులు ఎదురతున్నా వేటికీ అదరకుండా, బెదరకుండా వీరోచితంగా నిలబడి పోరాడుతున్న ప్రతి కార్మికుడికి అభినందనలు అని పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీన (సోమవారం) సానుకూలమైన విషయాన్ని తెలియజేస్తామని చెప్పిన మంత్రి నారాయణ, డిఎంఎ అధికారులు పేపరు ప్రకటనలు, స్టేట్‌మెంట్లకు పరిమితం అవ్వడం దారుణమన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా జీఓ నెంబర్ 36 ప్రకారం వేతనాలు రూ. 21,000, 24,500 పెంచాల్సి ఉండగా, 27 రోజుల నుంచి సమ్మె చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులకు కంటితుడుపు చర్యగా రూ. మూడు వేల చొప్పున పెంచుతున్నట్లు కనీసంగా యూనియన్‌నేతలతో చర్చించకుండా ఒంటెద్దు పోకడలతో కూటమి ప్రభుత్వం ప్రకటనలు చేయడం అత్యంత దారుణమని అన్నారు. ఇప్పటికే సిటీ ఆటో వర్కర్స్ యూనియన్, సిఐటియు లాంటి సంఘాలు సంపూర్ణ మద్దతునిచ్చాయని, ఇంకా అనేక సంఘాలు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించాలని, లేనట్లయితే కార్మికులకు అండగా తమ యూనియన్ నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి కె దుర్గారావు, యూనియన్ నాయకులు టి ప్రవీణ్, స్టీఫెన్‌బాబు, టి తిరుపతమ్మ,విజయలక్ష్మీ, దుర్గారావు, నల్ల శ్రీను, టి చిన్న, శీలం దాస్, వి సాంబులు తదితరులు పాల్గొన్నారు. సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ కమిటీ తరపున సమ్మెకు మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ సిఐటియు ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడారు. **తిరువూరు :** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని మున్సిపాలిటీ ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు సంఘీభావం తెలిపారు. తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు కార్మికులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని నాగరాజు సోమవారం సందర్శించారు. **జగ్గయ్యపేట :** మండలంలోని చిల్లకల్లు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 15 మంది కార్మికులకు ఏడు నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి జి.నితిన్‌కు సిఐటియు నాయకులు కోట రవికుమార్ కె.వెంకటేశ్వరరావు, ఎం.సోమేశ్వర రావు ఆర్.శేషు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఇంజినీరింగ్ సిబ్బంది గత ఆరు రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. దీక్షా శిబిరం వద్దకు మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, సిఐటియు నాయకులు కోటా రవికుమార్, ఆర్ శేషు, కె వెంకటేశ్వరరావు, మున్సిపల్ కార్మికుల నాయకురాలు పారా ఎలకమ్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తదితరులు మద్దతు ప్రకటించారు. న్యాయపరమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. **నందిగామ :** నందిగామ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి నందిగామ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం నందిగామ ఆర్డిఒ బాలకృష్ణకు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగ నాయకులు పరిమి రవి, తానూరి శ్రావణ్ కూమార్, దారెల్లి అశోక్ కుమార్ పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెలో భాగంగా కొండపల్లి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు తలపెట్టిన సమ్మె 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు మేస్త్రి యం వాసు, ఎలక్ట్రీషన్స్ శ్రీను, తిరుపతి రావు, వాల్ ఆపరేటర్స్ నరేష్, రాజేష్, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న కార్మికులు, సంఘీభావం తెలుపుతున్న సిఐటియు, సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - జి.కొండూరు : కూటమి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పాలనకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని మైలవరం ఎంఎల్ఏ వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. జి.కొండూరు మండలంలోని కుంటముక్కల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి గడపకు వెళుతూ ప్రజా సమస్యలడిగి తెలుసుకున్నారు. ప్రజలకు కరపత్రాలను అందజేశారు. ఇటీవల కుంటముక్కల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కమిటీ ఏర్పడింది. సొసైటీ చైర్ పర్సన్ సుక్వాసి శ్రీహరి మరియు సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నాబార్డు నిధుల నుండి 1.32 కోట్లు మంజూరైన ఇబ్రహీంపట్నం చతిస్ఘడ్ 30వ నంబర్ జాతీయ రహదారి వద్దనుండి కుంటముక్కల గ్రామంలోకి వెళ్లే బీటి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి అక్కల రామ్మోహన్ నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉయ్యూ నరసింహారావు, పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షులు సుఖవాసి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమల

ఆశాలతో వెట్టి చాకిరీ చేయించొద్దు

ప్రజాశక్తి - వత్సవాయి (పెనుగంచిప్రోలు) : ఆశా వర్కర్లకు సంబంధంలేని పనులు చేయించొద్దని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల డిమాండ్ చేశారు. పెనుగంచిప్రోలు ఆశ వర్కర్ల మహాసభ పెనుగంచిప్రోలులోని హరి గార్డెన్‌లో టి.సత్యవతి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, నేటికీ అవి ఆశాలతో చేయిస్తూనే ఉన్నారని ఆమె ఆరోపించారు. ఆశా వర్కర్లతో వ్యాక్సిన్ క్యారీయర్ల మోయించడం, వెల్నెస్ సెంటర్లు సచివాలయాలు తుడిపించడం, సాయంత్రం ఐదు గంటల వరకు కూర్చోబెట్టడం, ఎన్‌సిడిసిడి ఆన్‌లైన్ సర్వే చేయించడం ఆబా ఐడీలు ఇమినైజేషన్ పేర్లు రిజిస్ట్రేషన్లు ఆశాలతో చేయించడం సరైనది కాదన్నారు. మహాసభ అనంతరం 13 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా, యు.రాహేలు, కార్యదర్శిగా ఎం.జ్యోతి, వైస్ ప్రెసిడెంట్ టి.సత్యవతి, జాయింట్ సెక్రటరీగా పి.సుజాత, కోశాధికారిగా ఎం.సావిత్రి, పి.శిరీష పి.వెంకాయమ్మ, ఎన్ జాన్ మేరీ, మస్తానమ్మ, అనూష, బుజ్జి, నిర్మల తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ధారా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దుర్గమ్మకు బంగారు మంగళ సూత్రాలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై ఆషాడ సారె మహోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం విజయవాడ రామలింగేశ్వర పేటకు చెందిన జంధ్యాల కుమారస్వామి కుటుంబ సభ్యులు దుర్గమ్మను దర్శించుకుని బంగారు మంగళ సూత్రాలను విరాళంగా అందజేశారు. సుమారు ఐదు లక్షల రూపాయల విలువ చేసే 61 గ్రాముల బరువు గల రెండు బంగారు మంగళ సూత్రాలతో కలిసిన గోల్డ్ చైన్‌ను దాతలు అమ్మవారికి కానుకగా బహూకరించారు. దేవస్థాన అధికారులు ఆశీర్వచన మండపంలో దాత కుటుంబ సభ్యులకు వేద స్వస్తి అందజేసి అమ్మవారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు.

కాల్వలోకి దూసుకెళ్లిన బూడిద లారీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఖిల్లా రోడ్డులో బూడిద చెరువు నుండి బూడిద లోడుతో వస్తున్న లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కాల్వలోకి దూసుకెళ్లింది. అతివేగంగా వెళుతూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి సైడ్ కాల్వలోకి దూసుకెళ్లిందని స్థానికులు తెలిపారు. కళాశాలలు నుండి విద్యార్థులు, స్కూల్ పిల్లలు తిరుగు ప్రయాణం ఇదే సమయంలో రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. వర్షం కారణంగా ఎవరూ లేకపోవడంతో పెను ప్రాణనష్టమే తప్పిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

50వ డివిజన్లో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతవాసుల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు సిపిఎం ఫ్లోర్ లీడర్ స్థానిక కార్పొరేటర్ బోయి సత్తిబాబు వెల్లడించారు. 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండం ప్రాంతం నూకాలమ్మ గుడి వద్ద నూతనంగా నిర్మించనున్న రిటైనింగ్ వాల్ పనులకు సోమవారం స్థానికులతో కలిసి సత్యబాబు శంకుస్థాపనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో 50 డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంత వాసులకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. డివిజన్లో 10 రిటైనింగ్ వాల్ నిర్మాణాలు చేపట్టగా ఇప్పటికే ఆరు రిటైనింగ్ వాల్ నిర్మాణాలు పూర్తయినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే నూకాలమ్మ గుడి రోడ్ ప్రాంతంలో సుమారు రూ.49 లక్షల వ్యయంతో రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులకు భూమి పూజ చేపట్టామని తెలిపారు. 2017లో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి విఎంసి కౌన్సిల్ ఆమోదం తెలిపిన కొన్ని కారణాలతో పనులు నిలిచిపోయాయని గుర్తు చేశారు. మరల కౌన్సిల్లో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు సన్యాసిరావు పి రాజు ఎం గోవిందు సిహెచ్ కనకారావు. పి మహేష్.బి.రాము, బుచ్చమ్మ, కొండమ్మ. సత్యారావు పాల్గొన్నారు.

ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిధులు : నెట్టెం



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగయ్యపేట నియోజకవర్గంలో సాగునీటి సమస్యలను పరిష్కరించే దిశగా కీలక ముందడుగు పడింది. 38,627 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.489.28 కోట్ల నిధులు మంజూరు చేసిందని మాజీ మంత్రి, కెడిసిసి చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ ఈ నిధులు మంజూరు చేయడంలో ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే రామ రాజగోపాల్ చేసిన కృషి అభినందనీయమని "రాష్ట్రాభివద్ధికి పునాది రైతు అభివద్ధే. అది చంద్రబాబు అభివద్ధి దష్టితోనే సాధ్యమవుతుందని అన్నారు.

ప్రాజెక్టు పురోగతిలో ముఖ్యమైన దశలు

2019 ఫిబ్రవరి 16న, నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2020లో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టును "వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్"ప్రాజెక్టు స్థలాన్ని ముక్త్యాల నుంచి వేదాద్రికి మార్చి హడావుడిగా శంకుస్థాపన చేసి, తరువాత పనులు నిలిపివేశారు. రెండు నెలల క్రితం సీఎం చంద్రబాబు నాయుడును కలిసిన సమయంలో ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించగా వెంటనే స్పందించి రూ.489.28 కోట్ల నిధులు విడుదల చేశారు.

లబ్దిపొందే ప్రాంతాలు

ఈ ప్రాజెక్టు ద్వారా 38,627 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది, తద్వారా వేలాది మంది రైతులకు ఉపాధి, భద్రత, ఉత్పత్తి పెంపు లభించనుంది. జగ్గయ్యపేట మండలం గండ్రాయి, మల్కాపురం, చిల్లకల్లు, తిరుమలగిరి, బండిపాలెం, గౌరవరం, పోచంపల్లి, గుండబోయినపాలెం, వత్సవాయి మండలం ఇందుగుపల్లి, దేచుపాలెం, పెదమోదుగుపల్లి, చిన్నమోదుగుపల్లి, కన్నెవీడు, గోపినేనిపాలెం, భీమవరం, మక్కపేట, చిట్టేల, మంగోల్లు, పెనుగంచిప్రోలు మండలం కొణకించి, నవాబుపేట, తోటచర్ల, శనగపాడు, వెంకటాపురం, కొల్లిగోళ్ల, సుబ్బాయిగూడెం, పెనుగంచిప్రోలు, లింగగూడెం, ముండ్లపాడు ఉన్నాయన్నారు.

ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: లయన్స్ క్లబ్ ఆఫ్ జగ్గయ్యపేట మరియు డాక్టర్ వైయస్ జగన్ మోహన్ రావు మెమోరియల్ చైల్డ్ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 720 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు డాక్టర్ టీ.సునీత పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ ఉచిత కంటి పరీక్షలో 20 మంది విద్యార్థులకు కళ్ళజోళ్ళు అవసరమని గుర్తించి వారికి లయన్ శ్రీరాం బదరినారాయణ ఆర్థిక సహాయంతో ఉచిత కళ్ళజోళ్ళు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వపు గవర్నర్ లయన్ దేవినేని కిషోర్ కుమార్ పాల్గొని లయన్స్ సభ్యులతో కలిసి కొత్తగా ట్రస్ట్ ఏర్పాటు చేసి మొదటగా ఉచిత చైల్డ్ ఐ క్యాంపును జగ్గయ్యపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించటం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ బద్రి నారాయణ, కార్యదర్శి ఖాసీం సైదా, కోశాధికారి రవికుమార్, మొదటి ఉపాధ్యక్షులు కరుణాకర్, ప్రధానోపాధ్యాయులు పివి నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ లయన్ గాంధీ, లయన్ ఎస్‌వి సత్య నారాయణ, నారాయణరెడ్డి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టి బాబుకు సత్కారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చెన్నుబోయిన చిట్టి బాబును సోమవారం గొల్లపూడి టిడిపి కార్యాలయంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ భోగి బిక్షరావు సత్కరించారు. ఎంతో చారిత్రక ప్రాధాన్యత గల కొండపల్లి మున్సిపాలిటీకి తొలి చైర్మన్‌గా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిట్టిబాబు మాట్లాడారు.

బుడమేరుకు గండ్లు.. రైతులకు కడగండ్లు...

• ఏడాదైనా పూడ్చకపోవడంతో రైతుల్లో ఆందోళన



గత ఏడాది కేసరపల్లి వద్ద బుడమేరుకు పడిన గండిని పూడ్చని దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం: గతేడాది బుడమేరు కాలువకు పోటెత్తిన వరదతో రైతాంగం భారీగా నష్టపోయింది. వరద ప్రవాహం తాటికి బుడమేరు కాలువ గట్టుకు పలుచోట్ల గండ్లు పడిన కారణంగానే భారీ ముప్పు సంభవించింది. లక్షలాది ఎకరాల పంట పొలాలను, వేలాది నివాస గహాలను వరద నీరు ముంచెత్తింది. ముఖ్యంగా గన్నవరం నియోజకవర్గంలో బుడమేరు వరద వల్ల అత్యధికంగా రైతులు నష్టపోయారు. ఈ విపత్తు సంభవించి ఏడాది గడుస్తున్న ప్పటికీ ఇరిగేషన్ అధికారులు బుడమేరు కాలువ గట్లకు పడిన గండ్లను ఇంతవరకు పూడ్చలేదు. మరికొన్ని చోట్ల కాలువ గట్లు కోతకు గురై గండ్లు పడేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ వేసవిలో మరమ్మతులు చేస్తారని రైతులు ఎదురు చూసినప్పటికీ ఆ దిశగా ప్రయత్నాలేమి జరగ లేదు. ఇంతలోనే వర్షాకాలం రావడం. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతుల్లో మళ్లీ ఆందోళన రేగుతోంది.

గత ఏడాది వరదల వల్ల బుడమేరు కాలువ గట్టుకు గన్నవరం మండల పరిధిలో కేసరపల్లి, జక్కుల నెక్కలం, పలుచోట్ల గండ్లు పడ్డాయి. కాలువ గట్లు పలుచోట్ల కోతకు గురై బలహీనంగా మారాయి. దీంతో బుడమేరు కాలువకు మరోసారి వరదలు వస్తే తమ పంట పొలాలు, ఇళ్లు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని పరిసర గ్రామాల రైతులు భయాందోళన చెందుతున్నారు. మళ్లీ వరద వస్తే చాలా కష్టం అని చెబుతున్నారు.గన్నవరం నియోజకవర్గంలో బుడమేరు కాలువ సుమారు 30 కిలోమీటర్ల పొడవునా విస్తరించి ఉంది. విజయవాడ రూరల్, గన్నవరం, ఉంగుటూరు మండలాల మీదుగా నందివాడ మండలంలోకి కాలువ ప్రవేశిస్తుంది. గతేడాది కేసరపల్లి - మంతెన గ్రామాల మధ్య బుడమేరు కాలువకు పడిన భారీ గండ్లు పొలాలను ముంచేశాయి. ముఖ్యంగా రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎని కేపాడు, కేసరపల్లి, తరిగొప్పుల, వేంపాడు, వెళ్లి పాడు, చాగంటిపాడు, ఎలుకపాడు, లంకపల్లి, ఓంౖడపాడు, ఉంగుటూరు, ఆముదాలపల్లి, కొయ్య గూరపాడు, ముక్కపాడు గ్రామాల్లో ఎక్కువగా పంట పొలాలు, ఇళ్లు నీట మునిగాయి. వరద ముంపు వల్ల రైతులు తమ పంటలను పూర్తిగా కోల్పోయారు. నివాస గహాలు ముంపునకు గురైన ఆయా గ్రామాల ప్రజలు రోజుల తరబడి పునరా వాస కేంద్రాల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు రంగంలోకి దిగి బుడమేరుకు పడిన గండ్లను పూడ్పించా లని కోరుతున్నారు.

సత్వరమే గండ్లు పూడ్చాలి.. సుధాబత్తుల బుజ్జి, సిపిఎం నాయకులు, కేసరపల్లి,

గత ఏడాది వరదల వల్ల కేసరపల్లి-మంతెన గ్రామాల మధ్య బుడ మేరు కాలువ గట్టుకు భారీ గండి పడింది. దీనివల్ల కేసరపల్లి గ్రామ పరిధిలోని వేలాది ఎకరాల పంట పొలాలు ముంపుబారిన పడి భారీగా నష్టపోయాం. ఇంతవరకు ఇరిగేషన్ అధికారులు ఆ గండిని పూడ్చలేదు. దీనివల్ల పరిసర ప్రాంత రైతులంతా ఆందోళన చెందుతున్నారు.. సత్వరమే గండిని పూడ్చాలి.



విలేకర్లతో మాట్లాడుతున్న స్టేడియం కమిటి సభ్యులు

25న జిల్లా స్థాయి షటిల్, చెస్ పోటీలు

ప్రజాశక్తి - గుడివాడ : నందమూరి తారక రామారావు స్టేడియంలో ఈ నెల 25న జిల్లా స్థాయి షటిల్, చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చెసిన విలేకర్ల సమావేశంలో స్టేడియం కమిటి సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్‌తో కలసి ఉపాధ్యక్షుడు యలవర్తి మాట్లాడుతూ ఈ నెల 25న కఠారి శ్రీనివాసరావు మెమోరియల్ ఆధ్వర్యంలో షటిల్, చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొంటారన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో జీవితకాల సభ్యులు బొగ్గవరపు తిరపతయ్య, మేనేజర్ సత్యనారయణ, కోచ్‌లు పాల్గొన్నారు.



మైనేని చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గోవర్ధన్ , కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు

మైనేని హరిప్రసాద్‌కు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : భారత అణు విద్యుత్ పితామహుడు, కల్పకం న్యూ క్లియర్ రియాక్టర్ స్టేషన్ నిర్మాత, మండల పరిధిలోని పాత ఎడ్ల లంక గ్రామ వాస్తవ్యులు పద్మశ్రీ మైనేని హరిప్రసాద్ జయంతి వేడుకలు అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఎడ్ల లంక గ్రామంలో ఆ గ్రామ వాస్తవ్యులు టిడిపి నియోజకవర్గ నాయకులు ఎన్నారై బో బ్బా గోవర్ధన్ ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావుతో కలసి హరిప్రసాద్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరి ప్రసాద్ జీవితం ఆదర్శనీయమని, ఎడ్ల లంక గ్రామ అభివద్ధికి మైనేని చేసిన సేవలను కొనియాడారు. ప్రఖ్యాత డిఆర్డిఓ ప్రాజెక్ట్ దివి ప్రాంతంలో నెలకొల్పడం వెనక హరిప్రసాద్ కషి ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్ర సుధాకర్ గ్రామ సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం, టిడిపి నాయకులు పర్చూరీ దుర్గాప్రసాద్, బండి రాఘవ, మండలి రామ్మోహన్రావు, మేడికొండ విజయ్, బచ్చు హనుమాన్ పాల్గొన్నారు

పోస్టల్‌లో మెరుగైన సేవలకు 2.0 టెక్నాలజీ

ప్రజాశక్తి-పామర్రు : ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలను అందించడానికి భారత ప్రభుత్వ తపాలా శాఖ అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ 2.0 ని ప్రారంభించిందని పోస్టల్ ఇన్స్పెక్టర్ బెనర్జీ అన్నారు. స్థానిక పోస్ట్ ఆఫీస్ లో మండలంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ ల సిబ్బందికి టెక్నాలజీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త టెక్నాలజీ ద్వారా ప్రజలు తమ ఇంటి వద్ద నుంచే రిజిస్టర్ లెటర్స్ లేదా స్పీడ్ పోస్టులను బుక్ చేసుకోనవచ్చన్నారు. అలాగే ఎస్ఎంఎస్, ఈమెయిల్ ద్వారా బుకింగ్, డెలివరీ కు సంబంధించిన అప్డేట్స్ను ఎప్పటికప్పుడు పొందుతారని, అలాగే ఈ సాఫ్ట్వేర్ ద్వారా ఓటిపి బేస్డ్ లేదా ఆధార్ బేస్డ్ డెలివరీను ప్రజలు ఎంచుకోవచ్చని, యూపీఐ ద్వారా నగదు లావాదేవీలు చేసే సౌకర్యం కూడా ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పామర్రు పోస్టుమాస్టర్ కె.శ్రీనివాసరావు, విజయ్ కుమార్ తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్లు రద్దు చేయాలి

● రౌండ్‌టేబుల్‌లో ప్రజాసంఘాల నేతలు



ప్రజాశక్తి-కంకిపాడు : స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు మండల కార్యదర్శి తాడంకి నరేష్ అధ్యక్షతన కంకిపాడులో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ కౌలురైతుల సంఘం కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లలతో విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు కుట్ర పన్నుతున్నారని, కరెంట్ బాదుడి పేరుతో జనం జేబులు కొట్టి అదాని జేబులు నింపే పని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నారని ఆయన అన్నారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఇంటింటికి తిరిగి వాటి వల్ల నష్టాలపై కరపత్రం రూపంలో ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోతురాజు నాగేశ్వరావు, పాశం రవి, ఆశా వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు జి కుమారి, ప్రజా సంఘాల నాయకులు వీ. శివశంకర్, వి. మరీదాసు, ఎం చంటిబాబు తదితరులు పాల్గొన్నారు

వీరమ్మ తల్లికి బోనాల సమర్పణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆషాడ ఏకాదశి పురస్కరించుకుని స్థానిక ఉయ్యూరు వీరమ్మ తల్లి కి భక్తులు ఆషాడ బోనాలు సమర్పించారు. భారీ ఊరేగింపుతో, డప్పు వాయిద్యాలతో భక్తులు దానికి రావి చెట్టు వద్ద గల వీరమ్మ అత్తవారింటికి చేరుకున్నారు. వందలాది మంది భక్తులు ఆలయాన్ని చేరుకుని అమ్మవారిని దర్శించి చీర సారే సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవిపి రాజేంద్రప్రసాద్‌తో పాటు పలువురు రాజకీయం అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు తీర్చు కున్నారు. ఈ కార్యక్రమంలో.టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి, నేరుసు బాలకష్ణ, శ్రీకాంత్, నేరుసు గంగాధర్, నేరుసు వీరకుమార్ ,పారుపూడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రేపు ఐటిఐ అడ్మిషన్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడలోని కేబీఆర్ గవర్నమెంట్ ఐటిఐ కళాశాలలో చేరేందుకు ఈనెల 23వ తేదీన కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని కష్ణాజిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్ ఓ. మంజులాదేవి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో అప్లికేషన్ పెట్టుకున్న విద్యార్థులు బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు కౌన్సిలింగ్‌కు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. వివరాలకు 08674-295953, 9346118232, నెంబర్లని సంప్రదించాలన్నారు.

కోడూరు ఇన్చార్జి తహశీల్దారుగా కిర్మణయి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు ఇంచార్జి తహసీల్దారుగా డిప్యూటీ తహసీల్దార్ జలగం సౌజన్య కిరణ్మయి నియమితులయ్యారు. ఇక్కడ విధులు నిర్వహించిన శ్రీను నాయక్ ఇటీవల బదిలీ కాగా ఆయన స్థానంలో కొద్దికాలం నాగాయలంక తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్ ఇంచార్జిగా వ్యవహరించారు. కాగా పరిపాలన సౌలభ్యం కోసం ఉన్నత అధికారులు కోడూరు డీటీ కిరణ్మయికి ఇంచార్జి తహసీల్దారుగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కిరణ్మయి సోమవారం అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.

సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలంలో చినముత్తేవి గ్రామంలో ఎన్ఆర్‌జిఎస్ 7 లక్షల రూపాయల నిధులతో ఆర్‌సిసి రోడ్డుకు సోమవారం శంకుస్థాపన చేశారు. మండల టిడిపి అధ్యక్షులు రామలింగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ వీరంకి తులసీదాసు, కూటమి నాయకులు మండల సెక్రెటరీ భోగాది నాగేశ్వరరావు , సర్పంచ్ కొమ్ము సౌదామని పాల్గొన్నారు.

'మీకోసం' అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : డిఆర్‌ఒ



అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ప్రజల నుండి అందే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ హాలులో అదనపు ఎస్పి సత్యనారాయణ, మెప్మా పీడీ సాయిబాబు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు తో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. తొలుత డిఆర్‌ఓ అధికారులతో సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మీకోసం అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వాటిని సకాలంలో పరిష్కరించి ప్రజల్లో సంతప్తి స్థాయి పెంచాలన్నారు. ఈసారి ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 10 సూత్రాల కార్యక్రమంపై శకటాలు రూపొందించేందుకు సంసిద్ధం కావాలన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ ప్రోత్సాహకాలు : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ముగ్గురు అంతకుమించి పిల్లలు ఉన్న కుటుంబాలలో లక్కీ డిప్ ద్వారా ముగ్గురు ఎస్ నాగజ్యోతి, బొమ్మిడి నాగరాజు, ఎల్ లక్ష్మీపార్వతి లను ఎంపిక చేసి ఒక్కొక్కరికి ప్రశంసా పత్రం, 5 వేల రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతిగా డిఆర్‌ఓ, అదనపు ఎస్పీ అందజేశారు.

పచ్చిరొట్ట వాడకంపై గోడపత్రిక ఆవిష్కరణ : పచ్చి రొట్ట పైర్లను వాడటం ద్వారా 25 శాతం ఎరువులు ఆదా అవుతాయని, పచ్చి రొట్టె ఎరువుతో మట్టికి జీవం వస్తుందని తెలియజేస్తూ వ్యవసాయ శాఖ రూపొందించిన గోడపత్రాన్ని అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కే కన్నమ నాయుడు, డ్వామా, డిఆర్‌డిఏ పిడిలు శివప్రసాద్, హరిహరనాథ్, డీఎంహెచ్వో డాక్టర్ శర్మిష్ట, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజ తదితరులు పాల్గొన్నారు

సమస్య ఏదైనా ధైర్యంగా పిర్యాదు చేయండి : ఎస్‌పి

ప్రజలు ఎదుర్కొనే సమస్య ఏదైనా ధైర్యంగా పోలీసు వారికి పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు సూచించారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మీకోసం కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి చట్ట పరిధిలో విచారించి న్యాయం అందించడానికి కష్ణా జిల్లా పోలీస్ శాఖ ఎల్ల వేళల సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం 42 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు.

విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఫ్లాటర్ ఫ్రేమ్ వర్క్‌పై వారం రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎం.రఘువీర్ ట్రైనర్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వపు మొబైల్ యాప్ డెవలప్మెంట్ పద్ధతులతో పోల్చి ఫ్లాటర్ ఉపయోగాలు ఎలా ఉంటాయో ప్రాజెక్ట్ ఆధారంగా విద్యార్థులకు వివరించారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అప్పారావు, ఐటీ విభాగాతిపతి రత్న కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

తాతయ్య పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం, స్టేషనరీ పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : శ్రీ వాసవి సేవా సమితి జిల్లా జగ్గయ్యపేట వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య జన్మదినం సందర్భంగా పట్టణంలోని 14వ వార్డ్‌లోని 1,2 అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు నోట్ బుక్స్, పెన్సిల్, రబ్బలు, పలకలు, చాకెట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో మార్తి వీరకృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్నంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో పాటు స్థానికులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

సత్తెమ్మ తల్లికి ఎంఎల్ఎ ఆషాఢ సారె

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో శ్రీ సత్యమ్మ అమ్మవారి దేవస్థానంలో సోమవారం ఆషాఢ మాస సారే కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య పాల్గొని మాట్లాడారు. దేవస్థాన అభివృద్ధికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక యాత్రికులు, దేవస్థాన కమిటీ సభ్యులు, దేవస్థాన ఈవో పవన్ కుమార్, మండల అధ్యక్షుడు వీరంకి వీరస్వామి, పలువురు ప్రముఖులు మరియు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మకు సారె

ప్రజాశక్తి - వత్సవాయి : ఆషాఢ మాసం సందర్భంగా గ్రామంలో వేంచేసి ఉన్న తిరుపతమ్మకి మండలంలోని ముండ్లపాడు గ్రామస్తులు సారె, బోనాలు చెల్లించారు. అమ్మవారికి సారె సమర్పణ అనంతరం వారికి పండితులు ఆశీర్వాదం అందించారు. యాత్రికులకు ఆలయ అధికారులు అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేశారు. ఆలయంలో సర్పంచి గోడపాటి లావణ్య వైస్ ఎంపిపి గుంటుపల్లి వాసు ఉప సర్పంచ్ గుత్తా శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ గోడపాటి శ్రీనివాసరావు సొసైటీ మాజీ అధ్యక్షులు గోడపాటి రవికుమార్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

20 నిరుపేద కుటుంబాల దత్తత

ప్రజాశక్తి వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలం కొణకంచి గ్రామం హైవేపై గల పారామౌంట్ స్టీల్ యాజమాన్యం దాతృత్వం కలిగిన చైర్మన్ వెనిగండ్ల సురేష్ పి4 ప్రోగ్రాంలో భాగంగా ఇరవై నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఈ దత్త కార్యక్రమం కింద నవాబుపేట నుంచి 4, కొణకంచి నుంచి 9, ముండ్లపాడు నుంచి 9 నిరుపేద కుటుంబాల వారికి పి 4 దత్తత కార్యక్రమంలో భాగంగా సామాజిక, ఆర్థిక చేయూతని అందించనున్నట్లు పారామౌంట్ స్టీల్ చైర్మన్ వెనిగండ్ల సురేష్ తెలిపారు. పారామౌంట్ దత్త తీసుకునే కుటుంబాల వారు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వారి కుటుంబంలో విద్య, కూడు, గూడును మెరుగు పరుచుకుని మంచి భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవాలని పారామౌంట్ స్టీల్ చైర్మన్ వెనిగండ్ల సురేష్ తెలిపారు.

విద్యాసామగ్రి అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం, ఎర్రమాడు ఎంపిపి పాఠశాల విద్యార్థులకు చదువుకు సంబంధించిన పరికరాలను దాత అందజేశారు. గ్రామానికి చెందిన నాళ్ళ లక్ష్మణరావు మేనకోడలు సుగ్గల శ్రావణి జన్మదినం సందర్భంగా పాఠశాలలోని 30 మంది విద్యార్థులకు పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, వాటర్ బాటిల్స్, పరీక్ష ప్యాడ్‌లను వితరణగా అందచేశారు. ప్రతి సంవత్సరం తన జన్మదినం సందర్భంగా విద్యార్థులకు క్రమం తప్పకుండా వీటిని వితరణ

పిఎసిఎస్ కమిటీ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో మైలవరం ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాదు సోమవారం పాల్గొన్నారు. పిఎసిఎస్ చైర్మన్‌గా కోయ నెహ్రు, సభ్యులుగా రాగ చిన్న జమలయ్య, నడకుదిటి విఘ్నేశ్వరరావు ప్రమాణస్వీకారం చేశారు. నూతన త్రిసభ్య కమిటీని ఎమ్మెల్యే అభినందించారు. వ్యవసాయ సీజన్ ఆరంభం నేపథ్యంలో రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో పంపిణీ చేయాలన్నారు. సొసైటీని ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలకు తోడు సొసైటీ ద్వారా రైతుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

కాల్వ పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : అనాసాగరం గ్రామంలో తన సొంత నిధులతో కాలువ పూడిక తీత పనులు సోమవారం నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య ప్రారంభించారు. నందిగామ పట్టణం అనాసాగరం గ్రామంలో రైతులు తమ పంట పొలాలకు సాగునీరందించాలని చేసిన విజ్ఞప్తిపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పందించారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు తన సొంత నిధులతో అనాసాగరం-శనగపాడు సప్లై ఛానల్‌లో పూడిక తీత పనులను ప్రారంభించారు.

రైతుల పోరాట ఫలితంగా కదిలిన నాయకులు, అధికారులు

అనాసాగరం గ్రామంలో రైతుల పోరాట ఫలితంగానే అధికార పార్టీ నాయకులు, అధికారులు స్పందించి శనగపాడు సప్లయ్ ఛానల్ కాలవ పనులు ప్రారంభించారని సిపిఎం నందిగామ నాయకులు కర్రి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు చుండూరు సుబ్బారావు తెలిపారు. గత వారం రోజుల నుండి కాలవ పనులు ప్రారంభించారని రైతులు పోరాడారని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు దాటిన సాగునీరు లేక మాగాణి పోలాలు ఎండి పోతున్నాయని, నారుమడులు ఎండిపోయినాయని, ఇంతవరకు నాట్లు పడ లేదన్నారు. అనాసాగరం నీటి సంఘం అధ్యక్షుడు చలమల కష్ణ కాలవ పనులు చేసి బిల్లులు రాలేదని రాజీనామా పేరుతో రైతుల జీవితాలతో ఆటలాడు కోవద్దన్నారు. నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించారని, కాల్వ పూర్తిగా చేయాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ సుజనా శంకుస్థాపన



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పశ్చిమ నియోజకవర్గ అభివద్ధి కోసం పార్టీలకతీతంగా అందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. సోమవారం 56 వ డివిజన్ పాత రాజా రాజేశ్వరి పేటలోని జేపీ అపార్ట్‌మెంట్ డీ బ్లాక్ నుండి స్కై మెడికల్ అండ్ ఫాన్సీ షాప్ వరకు రూ.49.95 లక్షల నిధులతో 690 మీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, లైన్ నిర్మాణ పనులను, మహంకాలమ్మ టెంపుల్ జంక్షన్ నుండి రైల్వే గేటు వరకు పేవర్ బ్లాక్స్‌తో రహదారి విస్తరణకు రూ.48.23 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ముందుగా ఎర్ర కట్ట డౌన్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కూటమి నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుజనా చౌదరి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జేపీ అపార్ట్మెంట్ నివాసితులకు ఇచ్చిన హామీ మేరకు రోడ్లు, డ్రైనేజీలను నిర్మిస్తున్నామన్నారు. త్వరలోనే అప్రోచ్ రోడ్, వాటర్ ట్యాంక్ నిర్మాణం,పార్క్ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ జే శ్రీనివాస్, డీ ఈ మాధవి, ఏఈ జాస్మిన్, కార్పొరేటర్లు బుల్లా విజయ్, యలకల చలపతిరావు, టీడీపీ అధికార ప్రతినిధులు నాగుల్ మీరా, సయ్యద్ రఫీ, కూటమి నేతలు కోగంటి రామారావు, దనేకుల సుబ్బారావు, దేవకి, రెడ్డిపల్లి రాజు, పైలా సురేష్, జేపీ అపార్ట్మెంట్ వాసులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎఇల కొరత వల్లే కిషోర్ రిలీవ్‌లో జాప్యం : డిఇఇ

ప్రజాశక్తి - తిరువూరు : బదిలీ చేసిన స్థానంలో మరొకరిని నియమించడానికి ఏఇల కొరత ఉండటంతె కిషోర్‌కు రిలీవ్ ఆర్డర్ ఇవ్వటంలో జాప్యం జరిగిందే తప్ప ఆయనను ఇబ్బందులు పెట్టలేదని జలవనరుల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డిఇఇ) ఉమాశంకర్ తెలిపారు. తిరువూరు ఇరిగేషన్ ఏఇ వి.కిషోర్ తన బదిలీ, రిలీవ్ ఆర్డర్ అంశంపై ప్రజాశక్తి ఆయనను ప్రశ్నించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిషోర్ లెటర్‌లో చేసిన ఆరోపణలు సరైనవి కాదని, కిషోర్ రిక్వెస్ట్ లెటర్ పెట్టుకుంటే బదిలీ చేశామని తెలిపారు. ఆయన స్థానంలో మరొక ఏఇని నియమించటానికి సమయం పడుతున్నందున తిరువూరు సెక్షన్‌లో పెండింగ్ పనులు పూర్తయ్యాక రిలీవ్ లెటర్ ఇస్తామని కిషోర్‌కు చెప్పామన్నారు. కానీ ఆయన వినకుండా ఈ సంఘటనకు పాల్పడటం అత్యంత బాధాకరమన్నారు. కిషోర్ చాలా మంచివ్యక్తని, విధి నిర్వహణలో ఎంతో బాధ్యతగా ఉంటారని డిఇఇ అన్నారు. కంచికచర్ల డివిజన్ పరిధిలో 8 మండలాలున్నాయని, మండలానికి ఒక ఏఈఈ చొప్పున ఉండాల్సి ఉండగా కంచికచర్ల మండలం తప్ప మిగిలి ఏడు మండలాల్లో ఏఈఈ లు లేరని డిఈఈ వెల్లడించారు. తిరువూరు నియోజకవర్గంలో ఒక్క ఏ ఈఈ కూడా ప్రస్తుతం లేరన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున చెరువులు నిండినప్పుడు గండ్లు ఏర్పడితే మరమ్మత్తులు చేయాలన్న ఏఈఈ లేకపోతే సాధ్యపడదని చెప్పారు. ఎగ్జిక్యూటివ్ చీఫ్ ఇంజనీరింగ్ కూడా తిరువూరుకు ఏఈఈని నియమించమని లెటర్ కూడా పెట్టా మని తెలిపారు. త్వరలోనే తిరువూరుకు ఏఈ ఈ నియమించే అవకాశాలు ఉన్నాయని ఆయ న చెప్పారు.

తోకపల్లి రోడ్డు అభివృద్ధి చేయాలని ఆందోళన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు బస్టాండ్ ఔట్ గేట్ నుంచి సూర్యా రెస్టారెంట్ మీదుగా తోకపల్లి వెళ్లే రహదారిని తక్షణమే అభివృద్ధి చేసి వాహనదారుల ప్రాణాలను కాపాడాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సోమవారం ఆందోళన చేశారు. బస్టాండ్ ఔట్ గేట్ వద్ద రోడ్డుపై నిల బడి ఈ రోడ్డుతో పాటు కోకిలంపాడు, డిగ్రీ కళాశాల రోడ్డును తక్షణమే అభివృద్ధి చేయాలని నినాదాలు చేశారు. రెస్టారెంట్ మీదుగా తోకపల్లి వెళ్లే రహదారికి నిధులు మంజూరయినట్లు పంచాయతీ రాజ్ శాఖా మంత్రి పవన్ కల్యాణ్ ఫొటోలకు పాలభిషేకం చేసి ఆరు నెలలవుతున్నా ఎందుకు అభివృద్ధి చేయటం లేదని సిపిఎం నాయకులు ప్రశ్నించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి



ఆందోళన చేస్తున్న నాయకులు, స్థానికులు

మేకల నాగేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, ఎస్వీ.భద్రం, బలగాని వెంకటేశ్వరావు, ఆకుల రవి, వి.నాగరాజు, సిహెచ్.వెంకటేశ్వరరావు, షేక్ నాగుల మీరా, సత్తార్, ఎం.ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

టిఎన్‌టియుసి నేతకు పరామర్శ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : టిఎన్టియుసి నియోజకవర్గ కార్యదర్శి, వీటిపిఎస్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, మందడపు దుర్గారావును మైలవరం ఎంఎల్ఎ వసంత వెంకట కష్ణప్రసాదు సోమవారం పరామర్శించారు. దుర్గారావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇబ్రహీంపట్నంలోని దుర్గారావు నివాసానికి విచ్చేసి ఆయనను పరామర్శించి యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు.

ఆహార వ్యాపారులకు ఫాస్టాక్ సర్టిఫికెట్లు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పాన్ ఇండియా ఫుడ్ సేఫ్టీ పార్ట్నర్ కెవిజివిఎం ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత సంస్థ (ఫాసి) ఆమోదించిన ఫాస్టాక్ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకున్న జగ్గయ్యపేట పట్టణ ఆహార వ్యాపారులకు సర్టిఫికెట్లను సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రతి ఆహార వ్యాపారి వ్యక్తిగత శుభ్రత పాటించాలని, ఆదాయమే ప్రధానం కాకుండా మీ మనస్సాక్షితో ఆలోచించుకుని పరిశుభ్రమైన ఆహారం ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని, మీ మీ వ్యాపారాలకు ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్‌తో పాటు ఈ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి వ్యాపారి హోటల్లో, రెస్టారెంట్లో, తినుబండారాల అమ్మే ప్రతి వ్యక్తికి ఈ సర్టిఫికెట్లు తప్పనిసరిగా ఉండాలని, పాస్టాక్ ముఖ్య ఉద్దేశంగా పరిసరాల పరిశుభ్రత, ఆహార భద్రత, నాణ్యత పాటించడం, కల్తీని గుర్తించడం వంటి ప్రజలకు ఉపయోగకరమైనవి ఉన్నాయని అన్నారు. సౌత్ ఇండియా ఫాస్టాక్ ఇంచార్జి అధికారి మోహన బాబు, మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు, కౌన్సిలర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గోవుల సంరక్షణకు వితరణ

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానానికి ఆలయ గోశాలలో గోవుల సంరక్షణ నిమిత్తం హైదరాబాద్ నిజాంపేట ప్రాంతానికి చెందిన కెవిఎస్ రమేష్ మోహన లహరి 58116 రూపాయలను ఆలయ జంగం శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఆలయ అధికారులు దాతలను అమ్మవారి శేష వస్త్రాలతో, ప్రసాదాలతో సత్కరించారు.

బూటకపు వాగ్దాలతో మోసం : వైసిపి

ప్రజాశక్తి - కంచికచర్ల : సూపర్ సిక్స్ పేరుతో బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాడని నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ఆరోపించారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం మండల స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండలం వైసిపి అధ్యక్షుడు బండి మల్లిఖార్జున రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు అమలు సాధ్యంకానీ హామీలివటం అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించటం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వెన్నెతో పెట్టిన విద్యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు వేమా సురేష్ బాబు, నాయకులు కాలువ వాసుదేవరావు, పెదబాబు, పాటిబండ్ల హరి, వేల్పుల ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 7
మంగళవారం 22 జూలై 2025

పనిభారం తగ్గించాలని అంగన్‌వాడీల ఆందోళన



మచిలీపట్నంలో...

ప్రజాశక్తి-గన్నవరం : పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సోమవారం అంగన్వాడీలు ఆందోళన జరిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి అసోసియేషన్ నాయకులు కనకదుర్గ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. గ్రామాల్లో అంగన్వాడీలు తీవ్ర పని ఒత్తిడితో అనారోగ్యానికి గురవుతున్నారని చెప్పారు. ఆరోగ్యం దెబ్బతిన్న వారికి ప్రభుత్వం నుంచి ఏ విధమైన సహకారం అందడం లేదన్నారు. ముఖ్యంగా పనిచేయని సెల్ఫోన్లను ఇవ్వడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, సమాచారం అప్లోడ్ చేయడం కష్టమవుతుందని చెప్పారు. నాణ్యమైన సెల్ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.వెంకటేశ్వరరావు, గన్నవరం మండలం కార్యదర్శి తాతబ్బాయి, సంఘ నాయకులు నాగలక్ష్మి, ఖాదర్ బీ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)** : అంగన్వాడీల ద్వారా బాలింతలకు, గర్భిణీలకు, ఆరు నెలల నుంచి మూడేళ్ల వయసులోపు చిన్నారులకు పౌష్టికాహారం అందించే ప్రక్రియలో కొత్తగా ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపు హాజరు నిబంధన ఎత్తివేయాలని అంగన్వాడి వర్కర్లు, ఆయాలు సోమవారం మచిలీపట్నం పిడి కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్ల, హెల్పర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగత రమాదేవి మాట్లాడారు. మచిలీ పట్నం ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సిహెచ్ నాంచారమ్మ, కార్యదర్శి పి రెజీనా రాణి నేతత్వంలో సెక్టార్ లీడర్స్ లక్ష్మి సీతారత్నం, విజయశ్రీ, సుజాత, సౌజన్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, సిఐటియు నగర కన్వీనర్ చిరువోలు జయరావు మద్దతు తెలిపారు. అనంతరం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం ఎన్ రాణి కి పిడి కార్యాల యంలో అంగన్వాడీ సిబ్బంది ఆయాలు సమస్యలు పరిష్కారం కోరుతూ వినతిపత్రం సమర్పించారు. **ప్రజాశక్తి మొవ్వ** : మొవ్వ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అనంతరం సిడిపిఓకు వినతిపత్రం అందించారు. ప్రాజెక్టు గౌరవాధ్యక్షురాలు ఎస్ విజయలక్ష్మి, అధ్యక్షులు దగాని రాజారత్నం, కార్యదర్శి తాతా శివకుమారి, కోశాధికారి సిహెచ్ సునీత సిఐటియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి కరీముల్లా, సిహెచ్ గంగా భవాని తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు కంకిపాడు సిడిపిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు తాడంకి నరేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు 2022లో ఫోన్ ఇచ్చారనీ, ఆ ఫోన్లు ఇప్పుడు సరిగా పనిచేయట్లేదనీ, కొత్త ఫోన్లు ఇవ్వాలని కోరారు. కంకిపాడు ప్రాజెక్టు అధ్యక్షురాలు వై నళిని కుమారి, సెక్టార్ లీడర్లు రమా, విజయలక్ష్మి, హస్నాబి, కనకరత్నం, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డలోని సిడిపిఓ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్మికులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ శేషు కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి నాగమణి, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు. **ప్రజాశక్తి - గుడివాడ** : గుడివాడలోని సిడిపిఓ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధ్యక్షురాలు గీత మాట్లాడుతూ ఫేసు యాపులు సరిగా పని చేయకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సిడిపివో విజయఫ్లోరెన్స్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రాజెక్ట్ లీడర్లు టి వాణి, త్రివేణి, నిర్మల జ్యోతి, రమాదేవి, వెంకటరమణ పాల్గొన్నారు.


గన్నవరంలో...



మొవ్వలో...

సలార్‌దాదాకు అభినందనలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల నియమితులైన మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్ దాదాకు ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) సోమవారం అభినందనలు తెలిపారు. నగరంలోని ఇనుగులుపేట ఎం ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో సలార్ దాదాను పేర్ని కిట్టుతో పాటు నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి, మాజీ మేయర్ మోక వెంకటేశ్వరమ్మ, మాజీ డిప్యూటీ మేయర్లు తంటిపూడి కవిత, లంక సూరిబాబు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ అచ్చెబా, కార్పొరేటర్లు, అభినందించారు.


అవనిగడ్డ మండలంలో వ్యక్తికి సాయం అందిస్తున్న టిడిపి నాయకులు

ఏడాది పాలనపై కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పాతఎడ్లలంక, రామకోటిపురం, కొత్తపేట గ్రామాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పాత ఎడ్ల లంక గ్రామంలో పార్టీ నాయకులు బోబ్బా గోవర్ధన్ దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూ రీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న అబివృవద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించడంతోపాటు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మునిపల్లి వెంకటేశ్వరరావు అనారోగ్యం వల్ల కాలు తొలగించగా ఆయనకు గోవర్ధన్ రూ 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. గ్రామ సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం, మండల ప్రోగ్రాం చైర్మన్ కర్ర సుధాకర్, పార్టీ నాయకులు పర్చూ రీ దుర్గాప్రసాద్, బండే రాఘవ పాల్గొన్నారు. అదేవిధంగా రామకోటిపురం కొత్తపేట గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుపరిపాలన కరపత్రాలను అందజేశారు. డిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, గుడివాక శివరావు, పుల్లగోరు రాజేంద్రరావు, బొప్పన కాశీ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గూడూరు** : గూడూరు మండలం చిట్టి గూడూరు గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కష్ణ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలును ప్రజలకు వివరించారు. గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి,చిట్టి గూడూరు గ్రామ పార్టీ అధ్యక్షులు గొరిపర్తి చంద్రశేఖర్, చింతగుంట కష్ణ, గోపి నాగబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు** : కోడూరు మండల పరిధిలోని హరిపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివద్ధి పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొలిశెట్టి విట్టల్ రావు, తాత పోతురాజు, పిల్లి మల్లికార్జునరావు, మహమ్మద్ ఇమ్రాన్, బొడ్డు వెంకన్న పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ మిషన్ బృందం పర్యటన

ప్రజాశక్తి-ఉయ్యూరు : స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా జిల్లా స్వచ్ఛ సర్వేక్షన్ 25 మిషన్ బృందం సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎల్‌పిఓ సంపత కుమారి నేతృత్వంలోని మూడు బృందాలు మండలంలోని కాటూరు, బోళ్లపాడు, ముదునూరు గ్రామాల్లో పర్యటించి పారిశుద్యాన్ని తనిఖీ చేశారు. గ్రామంలో అమలవుతున్న పారిశుధ్య పనులను, తడి చెత్త పొడి చెత్త సేకరణను, మురుగునీటి పారుదల సౌకర్యాలను, ప్లాస్టిక్ వాడక నిర్మూలన కార్యక్రమాలను పరిశీలించారు.. గ్రామంలోని అంగ న్వాడీ కేంద్రాలను, పాఠశాలలను, కార్యాలయాలను పరిశీలించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న తీరును ప్రశంసిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి జివిస్వి శేషగిరిరావు, డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరావు, కాటూరులో సర్పంచ్ కె. ఆశాజ్యోతి, బోళ్లపాడులో సర్పంచ్ టి సురేష్ రెడ్డి ముదునూరులో సర్పంచ్ ఎం నాగలక్ష్మి లతోపాటు ఆయా గ్రామాల కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పట్టాభి సీతారామయ్య భవన నిర్మాణానికి తీర్మానించండి

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకులు, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన సీనియర్ పార్లమెంట్ సభ్యులు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణం కొరకు తక్షణమే నగర కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి అనుమతులు మంజూరు చేయాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. సోమవారం మచిలీపట్నంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు భవన నిర్మాణం కోసం 40 కోట్ల రూపాయలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, కేవలం స్థానిక రాజకీయాలతో భవన నిర్మాణానికి అనుమతి ఇవ్వకుండా కాలయాపన చేయడం సమంజసం కాదని బాలాజీ అన్నారు. గౌరవ మేయర్, డిప్యూటీ మేయర్లు 50 మంది కార్పొరేటర్లు రాజకీయాలకు అతీతంగా నగర అభివద్ధి కోసం తీర్మానాన్ని తక్షణమే ఆమో దించి అనుమతులు మంజూరు చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సిఫార్సు చేసినా జిల్లా కలెక్టర్, మచిలీపట్నం తాసిల్దార్ రెండు ఎకరాలు స్థలాన్ని మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసినా, భవన నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయకుండా కాలయాపన చేయటం సమంజసం కాదని బాలాజీ అన్నారు. ఈ సమావేశంలో నోబుల్ హైస్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు న్యాయవాది మద్దాల సువర్ణరాజు, న్యాయవాది కమ్మిలి విజయకుమార్ పాల్గొన్నారు.

హజ్ యాత్రకు పయనం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని తోట్లవల్లూరు గ్రామానికి చెందిన 9 మంది ముస్లింలు సోమవారం హజ్ యాత్రకు వెళ్లారు. జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎం ఎం దౌలా, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సలాం మక్కా హజ్ యాత్రకు వెళ్తున్న ముస్లిం సభ్యులను ఉయ్యూరు బైపాస్ వద్ద బస్సు ఎక్కించారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న ఈడుపుగల్లు శ్రీ సాయి జూనియర్ కాలేజ్ అన్ అకాడమీ క్యాంపస్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కృష్ణా జిల్లా కార్యదర్శి ఎస్. సమరం మాట్లాడుతూ కృష్ణాజిల్లా కంకిపాడు మండలం ఈడుపుగల్లులో ఉన్న శ్రీ సాయి జూనియర్ కాలేజీ అన్ అకాడమీ అక్రమ వసూలు పాల్పడుతూ విద్యార్థుల వద్ద ఫీజు మొత్తం చెల్లించినా ఇంకా రూ.30 వేలు 25,వేలు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని తల్లిదండ్రులను బెదిరిస్తుందని, దీనిపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీ సాయి జూనియర్ కాలేజీ రిజిస్ట్రేషన్ చేయించి ఆ పేరుతోనే గుర్తింపును పొంది ఇప్పుడు అదే కాలేజీలో అన్ అకాడమీ ఏ విధంగా నిర్వహిస్తున్నారన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థలు పాఠ్యపుస్తకాలు, అధిక ఫీజలు ఇష్టానుసారంగా వసూలు చేస్తూ దోపిడికి పాల్పడుతున్నాయన్నారు. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు కీర్తి , నాగేంద్రబాబు,సహాయ కార్యదర్శి హారిక, లు ఉన్నారు.


వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎంఇఎఫ్ అధ్యక్షునిగా రమేష్‌బాబు ఎన్నిక

ప్రజాశక్తి-చల్లపల్లి : అవనిగడ్డ నియోజవర్గ మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా కొక్కిలిగడ్డ . రమేష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు విక్టర్ బాబు తెలిపారు. ఆదివారం చల్లపల్లిలోని ఎన్టీఆర్ పార్క్ ఆవరణలో ఎంఇఎఫ్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దేవరపల్లి విక్టర్‌బాబు పాల్గొని నూతన కమిటీ ను ప్రకటించారు. ఈ కమిటీలో కొక్కిలిగడ్డ రమేష్ బాబు అధ్యక్షుడుగా, సిద్ధెల. యల మందయ్య జనరల్ సెక్రటరీగా, కొల్లూరు మోహనరావు ను కోశాధికారిగా ఎన్నుకున్నారు. జిల్లా ఎంఈఎఫ్ గౌరవ అధ్యక్షులు రావెళ్ల వరుణ్ కుమార్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ బొకినాల కృష్ణ పాల్గొన్నారు.

గుంతలమయంగా మొవ్వ రోడ్లు

ప్రజాశక్తి-మొవ్వ : మండల కేంద్రమైన మొవ్వ కోర్టు సెంటర్ నుండి అయ్యంకి ఆంజనేయస్వామి దేవస్థానం వరకు ఆర్ అండ్ బి రోడ్డు గుతంలుపడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పంది ంచి తక్షణమే నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



చోరీల నివారణకు వాహనాలకు జిపిఆర్‌ఎస్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : వాహనాలకు అందరూ జిపిఆర్‌ఎస్ పరికరాన్ని అమర్చుకోవాలని దాంతో ఆ వాహనాలు చోరీలకు గురైన సందర్భంలో ఎటువైపు వెళ్ళాయని పసికట్టే అవకాశం ఉంటుందని దొంగతనాలకు గురైన వాహనాలను సైతం పట్టుకునేందుకు వీలుగా ఉంటుందని ఏడిసిపి గుణ్ణం రామకృష్ణ, వెస్ట్ ఎసిపి దుర్గారావు తెలిపారు. సోమవారం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డు ఎస్ కన్వెన్షన్‌లో జరిగిన సురక్ష కమిటీ ప్రోగ్రాంలో జిల్లా సురక్ష కమిటీ కన్వీనర్ నరసయ్య ఆధ్వర్యంలో ఏడిసిపి గుణ్ణం రామకృష్ణ, వెస్ట్ జోన్ ఎసిపి దుర్గారావు, వన్ టౌన్ సిఐ గురు ప్రకాష్, కొత్తపేట సిఐ చిన్న కొండలరావు, భవానీపురం సిఐ ఉమామహేశ్వరరావు, ఇబ్రహీంపట్నం సిఐ చంద్రశేఖర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ వెస్ట్ డివిజన్ పరిధిలోని భవానీపురం పోలీస్ స్టేషన్ ప్రాంతంలో నేరాలు అదుపులోకి వచ్చాయని గతంతో పోల్చుకుంటే ఇప్పుడు శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని గంజాయి త్రాగుతూ హల్చల్ చేసేవారిని నీ యంత్రించామానిపేర్కొన్నారు

ఒక కంటైనర్‌లో ట్రాక్టర్‌ని ఎక్కించి దొంగలించిన సందర్భంలో సిసి కెమెరాల ద్వారా గుర్తించి రాజస్థాన్‌కి చెందిన ఆ కంటైనర్‌ను అనంతపురం బోర్డర్లో పట్టుకోగలిగామని సిసి కెమెరాలు ఉండటంవల్ల కేసులు త్వరగా పరిష్కరించేందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా ఏసీపీ దుర్గారావు తెలిపారు.

తిరువూరు విద్యార్థికి కరాటే నేషనల్ స్టార్ అవార్డు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు హర్షా కరాటే ఇనిస్టిట్యూట్ సీనియర్ కోచ్ ఎం.నాగేశ్వరరావు జాతీయ స్థాయి కరాటే స్టార్ అవార్డు లభించింది. విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లోని గుజ్జల సరళాదేవి కళ్యాణ మండపంలో ఆదివారం వైఎంకె అకాడమి జాతీయస్థాయి కరాటే స్టార్ అవార్డు పురస్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో నాగేశ్వరరావు సినీ హీరో భానుచందర్ చేతుల మీదగా అవార్డు తీసుకున్నారు. కరాటే ఇండియా చీఫ్ జెసి



కలైమని, జిల్లా చీఫ్ రహమాన్, సీనియర్ కోచ్ గౌతమ్ కుమార్, శివలు నాగేశ్వరరావును అభినందించారు. తనకు 2008లో 2009లో కర్నూల్ ద్రోణాచార్య అవార్డు చిత్ర ఆర్ట్ అకాడ మి, 2011 హైదరాబాద్ కు చెందిన బెస్టు చిత్రలేఖనం మాస్టర్ అవార్డు శ్రీ ఆర్ట్ కల్చరల్ అసోసి యేషన్, 2012 బెస్టు కరాటే మాస్టర్ అవార్డు రాజీవ్ గాంధీ స్పాట్ ఫౌండేషన్ అవార్డులు వచ్చి నట్లు నాగేశ్వరరావు తెలిపారు.

కరాటేలో తపోవన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట పట్టణంలోని తపోవన్ విద్యాలయం విద్యార్థులు కడపలో జరిగిన 4వ సౌత్ ఇండియా ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ 2025లో పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ప్రతి విద్యార్థి పథకం సాధించి ప్రతిభ చాటుకున్నారు. వారిలో పి.అభిషేక్ సిల్వర్ 1, బ్రాంజ్ 1, కె ఎస్ మహాదేవ్ గోల్డ్ 1, బ్రాంజ్ 1, ఆర్ ప్రణయ్ కీర్తన్ సిల్వర్ 2, ఎన్ ధనరేశ్వర్ గోల్డ్ 1, టీ ఆశిష్ బ్రాంజ్ 1, ఎం కార్తికేయ గోల్డ్ 1, పి మోక్షజ్ఞ బ్రాంజ్ 1 పథకాలు సాధించారు. ప్రతిభ సాటిన విద్యార్థులను, కరాటే కోచ్ ఈ పూజను ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ మండదపు సుధీర్ అభినందించారు.



కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థులు

డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణపై దృష్టి పెట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : విజయవాడ నగర పరిధిలో డ్రైనేజీ వ్యవస్థపై దృష్టిపెట్టాలని, నిర్వహణ పరంగా ఎక్కడా లోపాలు ఉండటానికి వీల్లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు స్పష్టం చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగరంలో క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించేందుకు కలెక్టర్ లక్ష్మీశ సోమవారం వివిధ ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి ముందు పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డు, నిర్మల్ కాన్వెంట్ రోడ్డు, వన్‌టౌన్ లో బ్రిడ్జ్ ప్రాంతాలను పరిశీలించగా.. పీజీఆర్ఎస్ కార్యక్రమం ముగిసిన అనంతరం దేవీనగర్, న్యూ రాజరాజేశ్వరిపేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పారిశుధ్యం, సక్రమ మురుగునీటి పారుదల, రక్షిత తాగునీరు అనేవి ప్రజల ఆరోగ్య భద్రతకు చాలా కీలకమని డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకుంటే మురుగునీరు రోడ్లపైకి చేరడంతో దుర్వాసనతో పాటు దోమలు పెరిగి ప్రజలు డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి విష జ్వరాల బారినపడే ప్రమాద ముందన్నారు. ఈ వర్షాకాలంలో ఎక్కడైనా నీళ్లు నిలిచినా, డ్రైనేజీ సమస్య ఉన్నా 91549 70454 నంబరుకు ఫోన్‌చేసి సమాచారమివ్వాలని సూచించారు. కలెక్టర్ వెంట విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. అన్నపూర్ణ ఉన్నారు.



డ్రెయినేజీ వ్యవస్థను పరిశీలిస్తున్న కలెక్టర్

గ్రామీణ రోడ్లు నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టండి..

పంచాయతీరాజ్ రోడ్లు నిర్వహణపై అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలని దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్లు పై రాకపోకలను పూర్తిగా కట్టడి చేయాలని, ఓవర్ లోడ్‌తో తిరిగే రోడ్ల పైకి వాహణాల రాకపోకలు పూర్తిగా నిషేదించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. స్వరాంధ్ర 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీగా లక్ష్యాలను సాధించేందుకు కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్‌ను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సందర్శించారు. రోడ్లు మరమత్తులకు గురికాకుండా అధికారులు ముందస్తు జాగ్రతలు చేపట్టాలన్నారు.

పిబి సిద్ధార్థలో కంప్యూటర్ సైన్స్ అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : యువతరం ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, సాంకేతికతతోనే మెరుగైన ఉపాధి లభిస్తుందని 'పై' డేటా సెంటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఉపాధ్యక్షులు కోటగిరి అభినవ్ అన్నారు. సోమవారం విజయవాడ పి.బి.సిద్ధార్థ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఏర్పాటుచేసిన 3వ అంతర్జాతీయ కంప్యూటర్ సైన్స్, టెక్నాలజీ నూతన ఆవిష్కరణల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తరచూ పరిశోధనపత్రాలు ప్రముఖ జర్నల్స్‌లో ప్రచురణ జరిగేలా నూతనాంశాల్లో ప్రావీణ్యం సముపార్జించాలని సూచించారు. క్రమశిక్షణ, అనువర్తిత జ్ఞానంతోనే జీవితం మలుపు తిరుగుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ మాట్లాడుతూ సాంకేతికతతోనే సమాజభవితవ్యం మెరుగుపడుతుందన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.రవికిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోకపోతే వెనకపడతారని హెచ్చరించారు. ఉప విభాగాధిపతి కోనేరు సుధీర్ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులు పరిశోధనపత్రాల రచనపై దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి



మాట్లాడుతున్న అభినవ్

కల్పనాధికారి కావూరు శ్రీధర్ మాట్లాడుతూ పబ్లిష్ లేదా పెరిష్ అనే నినాదాన్ని గుర్తెరిగి విద్యార్థులు పరిశోధనపత్రాలు ప్రచురించడం ద్వారా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని కోరారు. అమెరికా నుంచి నిమ్మగడ్డ వేణు అంతర్జాలవేదికపై వెంకట్ పోలా (అమెరికా), ఎం.కిరణ్ బాబు (అమెరికా) ఆన్‌లైన్ విధానంలో మాట్లాడుతూ ప్రోగ్రామింగ్, ప్రాజెక్టుల రూపకల్పన, సర్టిఫికేషన్లు తదితర అంశాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచాలని సూచించారు. చివరగా ఎంసిఎ, ఎంఎస్‌సి కంప్యూటర్స్ విద్యార్థులు పరిశోధనపత్రాలు సమర్పించారు.

షిరా డైమండ్స్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడను స్థానికులకే కాకుండా ఇతర ప్రాంతాల వానికి సైతం మహానగరంగా మార్చే ప్రక్రియలో నగరంలో ఆధునిక జీవన శైలిని పెంపొందించడం ఎంతో అవసరమని... ఈ నేపథ్యంలో విజయవాడ వేదికగా షిరా డైమండ్స్ ప్రారంభించడం అభినందనీయమని పౌర సరఫరాలు, ఆహార, వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలోని సాయి నగర్ శ్రీ గాయత్రి కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్‌లో సోమవారం గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు చేసిన షిరా డైమండ్స్‌ను మంత్రి నాదెండ్ల సోమవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ షిరా డైమండ్లను విజయవాడలో ఏర్పాటు చేసిన వ్యవస్థాపకులు శ్రీజ తిప్పల, లీలా యెమెనేని ఆధునిక దృష్టి, కృషి అభినందనీయమని ప్రశంసించారు. సహవ్యవస్థాపకురాలు శ్రీజ తిప్పల మాట్లాడుతూ, షిరా డైమండ్స్ 18 సంవత్సరాల అనుభవం కలిగిన లెగసీ బ్రాండ్ విజయవాడలో



ప్రారంభించబడిన మూడో స్టోర్ అన్నారు. గ్రాండ్ ఓపెనింగ్ ఈ ఫర్లలో భాగంగా షిరా డైమండ్స్ బంగారు ఆభరణాలపై 50 శాతం ఫ్లాట్ తగ్గింపు, డైమండ్ క్యారెట్ ధరలపై శాతం తగ్గింపు, పోల్కీ ఆభరణాలపై తయారీ ఛార్జీలు లేదా వృథా రుసుములు ఉండవని అన్నారు. ఇది విజయవాడ ప్రజలకు న్యూ ట్రీట్ అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనురాధ, ప్రముఖులు పాల్గొన్నారు.

స్మైల్ ట్రైన్ గుడ్‌విల్ అంబాసిడర్‌గా సినీ నటి పావని

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : గ్రహణం మొర్రి అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్మైల్ ట్రైన్ ఇండియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుడ్‌విల్ అంబాసిడర్‌గా సినీనటి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ పావని గంగిరెడ్డి నియమితుల య్యారని నిర్వాహకులు మమత ఒక ప్రకటనలో తెలిపారు. – అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమంలో అధికారికంగా ప్రకటించారని తెలిపారు. ఈ భాగస్వామ్యంతో గ్రహణం మొర్రితో బాధపడుతున్న వ్యక్తులు, ఆయా కుటుంబాలకు ధైర్యం ఇవ్వడానికి స్మైల్ ట్రైన్ ప్రారంభించిన ప్రపంచ క్లెఫ్ట్ అవగాహనా దినోత్సవం (జూలై 20) సందర్భంగా కొనసాగుతోందన్నారు. గ్రహణం మొర్రితో బాధపడుతున్న పిల్లలతో మాట్లాడితే మనస్సు చలించిపోయిందన్నారు. గ్రహణం మొర్రి చికిత్స శారీరక ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, ఆత్మవిశ్వాసానికి ఎంతో అవసరమని తెలుస్తుందన్నారు. ఈ అంశంపై మరింత అవగాహన పెంచేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. బసవతారకం ఇండో–అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ అండ్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్లాస్టిక్ సర్జన్, స్మైల్ ట్రైన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ముఖుంద్ రెడ్డి మాట్లాడుతూ గ్రహణం మొర్రిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

సెమికాన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎలక్ట్రానిక్, టెక్నాలజీ గురించి నూతన ఆవిష్కరణలు తెలియచేసేందుకు నిర్వహించే సెమికాన్ ఇండియా 2025కు రిజిస్ట్రేషన్ ప్రారంభించినట్లు నిర్వహణ అధ్యక్షులు అజిత్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న కాలం అంతా ఎలక్ట్రానిక్‌పై ఉందని, ఇందులో ఎన్నో మార్పులు వచ్చాయని వాటిని గురించి తెలియచేసేందుకు ఈ సెమికాన్ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 2 నుండి 4వ తేదీ వరకు జరుగుతుందని, ఇందులో సుమారు 18 దేశాల నుండి ప్రతినిధులు పాల్గొం టారని అన్నారు. 300కు పైగా ప్రదర్శనలుం టాయని, ఉపకరణాలు, సిలికాన్, డిజైన్, సిస్టమ్ వంటివి ఎన్నో ప్రదర్శనలో ఉంటాయన్నారు. వివరాలకు సెమికాన్ వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

సామ్‌సంగ్ ఫ్యూచర్ ఫార్వర్డ్ బిజినెస్ స్టూడియో ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, ఇంటర్నేషనల్ బిజినెస్ పార్క్ ఒబెరాయ్‌లో అత్యాధునిక బిజినెస్ ఎక్స్‌పీరియన్స్ స్టూడియోను ప్రారంభించి నట్లు సంస్థ ప్రతినిధి కె.రాజశేఖర్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో వివరాలను తెలిపారు. ఈ భవిష్యత్తు కేంద్రీకృత స్థలం అత్యాధునిక సామ్‌సంగ్ పరికరాల మధ్య సజావుగా పరస్పర చర్యను ప్రదర్శిస్తుం దన్నారు. తద్వారా బి2బి భాగస్వాములకు విస్తృత శ్రేణి ఇంటిగ్రేటెడ్ వ్యాపార ఉత్పత్తులను అందిస్తుందని తెలిపారు.

3,600 అడుగుల త్రివర్ణ పతాకంతో ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ వన్ టౌన్లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)లో ఎన్ఎస్ఎస్ యూనిట్ సహాయంతో విజయవాడలోని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్‌తో కలిసి 3,600 అడుగుల జెండా ర్యాలీని నిర్వహించింది. సోమవారం జరిగిన ర్యాలీలో దాదాపు 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ర్యాలీలో 3,600 అడుగుల పొడవైన జాతీయ జెండాను మోశారు. ఈ ర్యాలీ భవానీపురం నుండి ప్రారంభమై 1.5 కిలోమీటర్ల దూరం ప్రయాణించి స్వాతి సర్కిల్ వరకు సాగింది. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్థానిక నివాసితులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ చిట్టి అమర్ సుధీర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శరవణ కుమార్, ఎస్ఎస్ పిఒ వి.శ్రీకాంత్ రెడ్డి, అన్ని విభాగాల హెచ్ఒడిలు, కళాశాల నుండి అన్ని ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

